
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

పెద్దపల్లి

శుక్రవారం ▪ 11-8-2017

మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని

'ఖని'లో రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న మక్కాన్‌సింగ్ తదితరులు


- సింగరేణి, ఎన్‌టీపీసీ భూములిచ్చినా పట్టించుకోని ప్రభుత్వం
- పార్టీలకు అతీతంగా పోరాటాలకు సిద్ధం కావాలి
- శాప్ మాజీ చైర్మన్ మక్కాన్‌సింగ్

- కళ్యాణ్‌నగర్

3

ఎలక్షన్ కమిషన్

కొరడా..



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించింది. ఎన్నికల నియమావళిని అనుసరించి వ్యయం వివరాలను సమర్పించని 363 మంది అభ్యర్థులపై అనర్హత వేటు వేసింది. అధికార టీఆర్‌ఎస్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. రామగుండం నగరపాలక సంస్థ పాలకవర్గానికి 2014 మార్చి 30న ఎన్నికలు జరిగాయి. 512 మంది అభ్యర్థులకు గాను ఎన్నికల్లో గెలిచిన 50 మందితో పాటు మరో 99మంది తమ వ్యయ వివరాలను సమర్పించారు. మిగతా 363 మంది ఏ వివరాలను సమర్పించలేదు. ఈ పరిణామాలను ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసింది. పెద్దపల్లి నగరపంచాయతీలో 36 మంది అభ్యర్థులు అనర్హత వేటుపడిన జాబితాలో ఉన్నారు. పెద్దపల్లి అభ్యర్థులకు ఇంకా ఉత్తర్వులు రావాల్సి ఉంది.

- కోల్‌సిటీ

- రామగుండంలో 363మంది అభ్యర్థులపై అనర్హత వేటు
- ఎన్నికల వ్యయం సమర్పించనందుకు చర్యలు
- మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం...
- జాబితాలో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు

3



పోచంపాడ్‌కు తరలిన

గులాబీ శ్రేణులు

- త్రివేణి జలాలతో ఎమ్మెల్యే మధు
- మండలాల నుంచి తరలిన రైతులు, కార్యకర్తలు

- మంథని

20

కాంట్రాక్టర్లకు లాభం కోసమే

ప్రాజెక్టుల రీడిజైన్



- రాష్ట్రంలో ప్రాజెక్టులు లేనట్లు ప్రచారం చేస్తున్న ప్రభుత్వం
- కాంగ్రెస్ నిర్మించిన ఎల్ఎండీ ద్వారానే సిద్దిపేటకు తాగునీరు
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు

- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

8

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి



గులాబీ రంగు పురుగుపై రైతులను

అప్రమత్తం చేయండి

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి

- కలెక్టరేట్

6

చార్జిషీట్, బదిలీలకు భయపడేది లేదు



సమావేశంలో మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

గోదావరిఖని

9

ఉద్యోగ పర్వం

ప్రభుత్వ డ్రైవర్ల సమస్యలు ఎన్నో..

● గుర్తింపునకు నోచుకోవడం లేదని ఆవేదన

జగిత్యాల టౌన్ : ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహించేది 9 గంటలే కాగా తమకు మాత్రం 24 గంటల డ్యూటీ అయిపోయిందని ప్రభుత్వ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంత కష్టపడ్డా తమకు సరైన వేత నా లు కానీ, అలవెన్సులు కానీ, కనీసం గు ర్తింపైనా లేదని డ్రైవర్లు వాపోతున్నారు. ప్రభుత్వ డ్రైవర్ల వృత్తి సమ స్యలపై జగిత్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అధ్యక్షుడు ఎండీ వకీల్ పలు విషయాలు వెల్లడించారు. రెవెన్యూ, వ్యవసాయ, మున్సిపల్, వైద్య, ఆరోగ్య శాఖ, సహకార, ఆర్థిక, డీఆర్‌డీఏ, బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్‌లు, రోడ్లు, భవనాల శాఖ, ఎస్సారెస్పీ, నీటి పారుదల, విద్యాశాఖ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్ తదితర ప్రభుత్వ శాఖల్లో డ్రైవర్లుగా ఎంతో మంది పని చేస్తు న్నారు. ఎంత సర్వీసు ఉన్నా ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు, ప్రత్యేక అలవెన్సులు, అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వకపోగాతమను గుర్తించే ఏ కార్యక్రమం ఇప్పటి వరకు ప్రభుత్వాలు చేపట్టలేదనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేతనాలు, అలవెన్సులూ తక్కువే..

వేతనాల విషయంలో ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పోల్చినప్పుడు డ్రైవర్లకు చాలా తక్కువ. 9వ పీఆర్‌సీలో వీరికి ఎలాంటి మేలు జరుగలేదు. వీరు రూ.10,300 మూల వేతనం కోరితే పీఆర్‌సీ రూ. 8440 మాత్రమే సిఫార్సు చేసింది. స్పెషల్ అలవెన్సు రూ.650 కోరి తే రూ.350 మాత్రమే ఇచ్చింది. త్వరలో ప్రకటించనున్న పదో పీఆర్‌సీలోనైనా వీరికి రూ.11,200 బేసిక్‌పేగా ప్రారంభిస్తూ వీటితో పాటు స్పెషల్ అలవెన్సులు రెట్టింపు ఇవ్వాలి. ప్రమాదంలో మరణిస్తే కేవలం రూ.లక్ష ఎక్స్‌గ్రేషియా మాత్రమే చెల్లిస్తున్నారు. దీన్ని రూ. 10 లక్షలకు పెంచాలి. తీవ్రంగా గాయపడితే రూ.5 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ డ్రైవర్లందరికీ ఏడాదికి రూ.6000 యూనిఫాం అలవెన్సు ఇవ్వాలి. స్పెషల్ టీఏ ప్రస్తుతం నెలకు రూ.275 జీఓ ఎంఎస్ నెం. 279 తేది : 15-10-2005 ప్రకారం ఇస్తున్నారు. గత పీఆర్‌సీ ఇంకా 50 శాతం పెంచాలని సిఫార్సు చేసినా కేవలం రూ.50 మాత్రమే పెంచారు. కనుక ఈ పదో పీఆర్‌సీలో కనీసం రూ.1000 ఇవ్వాలి. కార్పొరేషన్లలో పని చేసే డ్రైవర్లకు మోటార్ సైకిల్ పెట్రోల్ అలవెన్సు రూ.750 నుంచి రూ.1500 పెంచాలి. సెలవు రోజుల్లో డ్యూటీకి హాజరైన డ్రైవర్లకు ప్రస్తుతంఇస్తున్న రెమ్యూనరేషన్ రూ. 50 నుంచి రూ.100 వరకు పెంచాలి. ప్రైవేటీ కరణ విధానాల్లో భాగంగా ప్రభుత్వ వాహన డ్రైవర్ల రిక్రూట్ మెంట్లలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో డ్రైవర్ల నియామకాలులేక ఉన్న డ్రైవర్లకు పని భారం అధికమై సతమత మవుతున్నారు.మండల కేంద్రాల్లో ప్రభుత్వ శాఖల అధికారులకు వెహికిల్ అలవెన్సులు మంజూరు చేస్తుండటంతో వారు ప్రైవేట్‌గా వాహనాలను టాక్సీకి తీసుకుంటూ పనులు వెళ్లదీసుకుంటున్నారు. ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు నెలకు రూ.12 వేల నుంచి రూ.18 వేలు చెల్లిస్తున్న ప్రభుత్వం ప్రభుత్వ సర్వీసుల్లోకి కొత్తగా డ్రైవర్ల నియామకాలను మాత్రం చేపట్టడం లేదు.

ప్రైవేటీకరణ విధానానికి స్వస్తి చెప్పాలి


● జగిత్యాల జిల్లా రెవెన్యూ ఉద్యోగుల అధ్యక్షుడు ఎండీ వకీల్



ప్రభుత్వ డ్రైవర్ల బతుకులపై దృష్టి సారించి వేతనాలు, అలవెన్సులు మెరుగుపరచడంతో పాటు ప్రైవేటీకరణ విధానానికి స్వస్తి చెప్పాలి. అన్ని జిల్లా, మండల కేంద్రాల్లోని కార్యాలయాల్లో డ్రైవర్ల నియామకాలు చేపట్టి పని భారం తగ్గించాలి. డ్రైవింగ్ కాకుండా ఇతర పనులు చూస్తున్న ప్రభుత్వ డ్రైవర్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.

మన నగరం నుంచి

సందర్భం
నేడు పైడి జయరాజ్ వర్ధంతి



మహానటుడిగా..

● కరీంనగర్‌లో పుట్టి.. హిందీ చిత్రసీమలో అడుగిడి..

● నటుడిగా, దర్శకుడిగా రాణించిన జయరాజ్..

కరీంనగర్‌లో పుట్టి... సినిమాలపై మోజుతో ముంబైకి వెళ్లి.. మూకీ సినిమాలతో తన ప్రస్థానాన్ని ప్రారంభించి 167 సినిమాల్లో కథానాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించారు పైడి జయరాజ్.. పలు సినిమాలకు నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరించారు.. ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 1980లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరించింది.. మనం మరిచిపోయిన మహానటుడి గురించి ప్రత్యేక కథనం ఆయన వర్ధంతి సందర్భంగా..

కరీంనగర్ కల్చరల్: భారతీయ సినిమా రంగానికి తెలంగాణ నుంచి అందులో కరీంనగర్ జిల్లా నుంచి వెళ్ళిన ఆణిముత్యం లాంటి నటుడు పైడి జయరాజ్. సెప్టెంబర్ 28, 1909లో కరీంనగర్‌లో జన్మించిన జయరాజ్ హైదరాబాద్ నిజాం కళాశాలలో చదివి సినిమాలపై మోజుతో 1928లో ముంబాయి చేరుకున్నారు. 2000 సంవత్సరం ఆగస్టు 11న ఆయన మరణించారు. శుక్రవారం జయరాజ్ వర్ధంతి సందర్భంగా జయరాజ్ చరిత్ర, ఆయనతో గల అనుభూతుల్ని సినీ విమర్శకుడు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ వారాల ఆనంద్ ఆంధ్రజ్యోతితో ఇలా పంచుకున్నారు.

● **మూకీ సినిమాల నుంచి నట ప్రస్థానం..**

1928లో జయరాజ్ బాంబే వెళ్ళి మూకీ సినిమాల్లో హీరోగా నటించి జీవితాంతం హిందీ సినిమా రంగం భూమికగా ఎదిగి దేశ వ్యాప్తంగా పేరు గడించారు. 70 ఏళ్ళ పాటు సినిమా రంగంలో వెలుగొందిన గొప్ప నటుడు. 1931లో అలంఆరాతో భారతీయ సినిమా రంగం మాటలు నేర్వక ముందే మూకీ యుగంలోనూ సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. అత్యంత ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును 1980లోనే అందుకొని టవరింగ్ పర్సనాలిటీగా నిలిచారు. దర్శకుడిగా, నిర్మాతగా కూడా ఆయన చెరగని ముద్ర వేశారు.



● **167 చిత్రాల్లో నటుడిగా....**

జయరాజ్ 11 మూకీ, 156 టాకీ సినిమాల్లో హీరోగా అనేక సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటించారు. దర్శకుడిగా 1945లో ప్రతిమ, 1951లో సాగర్, 1959లో రాజ్‌ఘర్ సినిమాలకు దర్శకత్వం వహించారు. నిర్మాతగా పీజే ఫిల్మ్ యూనిట్ బానర్ మీద నర్గీస్ కథా నాయికగా సాగర్ సినిమాను నిర్మించారు. హిందీ, ఉర్దూ, గుజరాతీ, మరాఠీ భాషల్లో నటించిన జైరాజ్ 1990లో ఖూన్‌భరీమాంగ్ టీవీ సీరియల్‌లో కూడా నటించారు. తెలుగులో సుప్రసిద్ధ నటుడు చిత్తూరు నాగయ్యతో కలిసి ఒక సినిమాను నిర్మించాలనుకున్నా ఆయన మరణంతో ఆ ప్రాజెక్టు చేయలేక పోయారు. 1975లో తెలుగు వాళ్ళలో బీఎన్ రెడ్డికి ఫాల్కే అవార్డు రాగా 1980లో ఆ అవార్డు అందుకున్న తెలంగాణ చెందిన తొలి వ్యక్తి జయరాజ్. అర్థవంతమైన సినిమాలను ప్రదర్శిస్తూ ఉత్తమ సినిమాలను ప్రజల వద్దకు తీసుకవచ్చే కృషిలో ఉన్న కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ తొలిసారి పైడి జయరాజ్ గురించి రాష్ట్ర స్థాయిలో వ్యాసాలు రాసి, టీవీల్లో చెప్పి రేడియో ప్రసంగాలు చేసి ఆయన గొప్పదనాన్ని ప్రజానీకం ముందు‌కు తెచ్చింది. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కూడా జయరాజ్‌కు ప్రతిభను గుర్తించలేదు.. పైడి జయరాజ్ పేరిట జాతీయ స్థాయిలో ఒక సినిమా అవార్డును ప్రభుత్వం నెలకొల్పాలి. ఆయన పేరిట స్మారక మందిరం ఏర్పాటు చేయాలి.



వారాల ఆనంద్

జయరాజ్ స్మారక కళామందిరం ఏర్పాటు చేయాలి...

● పొన్నం రవిచంద్ర, కఫిసొ కార్యదర్శి



తెలంగాణ కీర్తిని దశ దిశలా చాటిన పైడి జయరాజ్ స్మారక కళా మందిరాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. కరీంనగర్ ఫిలిం సొసైటీ కూడా ఆయన చరిత్రను, సినిమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ఆయన పేరుపై ఓ జాతీయ అవార్డు నెలకొల్పి అర్హులైన వారికి అందించాలి. మనమంతా గౌరవించదగ్గ గర్వించదగ్గ వ్యక్తి జయరాజ్.

ధర్మపురి ఆలయ సమాచారం

ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో వసతి సౌకర్యాలు

ధర్మశాలలు (కాటేజీలు): (24గంటలకు)

1) ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ.750
2) నాన్ ఎ/సి గదులు (బస్టాండ్ వద్ద)	రూ. 400
3) ఎ/సి సూట్స్ (దేవాలయం వెనుక)	రూ. 750
4) టి.టి.డి వసతి గదులు	రూ. 150
5) ఎస్.ఆర్.ఆర్. ధర్మశాల వసతి గదులు	రూ. 150

హరిత హోటల్ (టూరిజం):

1) ఎ/సి గదులు	రూ. 1,050
2) నాన్ ఎ/సి గదులు	రూ 600

ఫోన్ నెంబర్లు:

శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం	08724-273227
శ్రీలక్ష్మి నరసింహ స్వామి సదన్	08724-273888
టీటీడీ ధర్మశాల	08724- 273253
దేవస్థానం కార్యనిర్వాహణాధికారి	: 9491000706
హరిత హోటల్ యూనిట్	: 8499830816



మఠం: ధర్మపురి శ్రీ మఠం

ధర్మపురికి చేరుకునే రోడ్డు మార్గాలు:

ఆదిలాబాద్ జిల్లా నుంచి రాయపట్నం ఎన్‌హెచ్ 63 మీదుగా, కరీంనగర్ నుంచి రాయపట్నం హైవే మీదుగా, నిజామాబాద్ నుంచి జగిత్యాలమీదుగా ఎన్‌హెచ్ 63పైన ధర్మపురి క్షేత్రానికి చేరుకోవచ్చు.

- ధర్మపురి

దసరా సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

● పాతూరి రాజిరెడ్డి, పీఆర్టీయూ తెలంగాణ, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు



ఉద్యోగి వాయిస్

వెల్గటూర్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏకీకృత సర్వీస్ నిబంధనలు రూపకల్పన చేసి రాబోయే దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి. సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభిస్తాయి. పర్యవేక్షణ పెరిగి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. అర్హత గల స్కూల్ అసిస్టెంట్‌లకు 40 శాతం కోటా మేరకు జీవో నంబర్ 302ను పునరుద్ధరించి జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించేలా చట్టం చేయాలి. విద్యార్థుల నమోదు ప్రాతిపదికన ప్రతి మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలి. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంతో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నిబంధనలు రూపొందించాలి.

రామగుండంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని రాస్తారోకో



ఆందోళన విరమింపజేస్తున్న పోలీసులు

కళ్యాణ్‌నగర్ : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని గురువారం గోదావరిఖని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమీపంలోని రాజీవ్ రహదారిపై శాప్ మాజీ చైర్మన్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు, కరీంనగర్‌లో కేసీఆర్ సింగరేణి, ఎన్‌టీపీసీ అధికారులతో పాటు శాసన సభ్యులను పిలిచి మాట్లాడారని గుర్తు చేశారు. సింగరేణి యాజమాన్యం భూములు ఇవ్వడంతో పాటు నిర్మాణంలో భాగస్వామ్యంగా ఉంటానని చెప్పినా ఇంత వరకు కళాశాల ఊసులేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రామగుండంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఇప్పటికైనా రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ మెడికల్ కళాశాల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించాలని, మేయర్, కార్పొరేటర్లు పార్టీలకు అతీతంగా ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాల కోసం విద్యార్థులతో కలిసి ఆమరణ నిరాహారదీక్ష చేయనున్నట్టు చెప్పారు. ఇప్పటికైనా సింగరేణి కార్మికులకు, రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలకు మెడికల్ కళాశాల ఏర్పాటుపై కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మక్కాన్‌సింగ్ డిమాండ్ చేశారు. రాస్తారోకోతో రాజీవ్ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ధర్నాలో మక్కాన్‌సింగ్ యువసేన జిల్లా అధ్యక్షుడు నెలకంటి రాము, ఇసంపల్లి అంజులు, ఫక్రుద్దీన్, మేకల పోషం, నజీమోద్దీన్, అనుమ సత్యనారాయణ, కనుకుంట్ల అశోక్, రాదండి శ్రీను, దూళికట్ట సతీష్, దబ్బెట ఉదయ్, కేసారపు రాకేష్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈసీ కొరఢా

- ●రామగుండంలో 363మంది అభ్యర్థులపై అనర్హత వేటు
- ●మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం
- ●జాబితాలో వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు

కోల్‌సిటీ : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించింది. ఎన్నికల నియమావళిని అనుసరించి ఎన్నికల వ్యయం వివరాలను సమర్పించని 363మంది అభ్యర్థులపై అనర్హత వేటు వేసింది. అధికార టీఆర్ఎస్‌తో పాటు విపక్ష కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసింది. పెద్దపల్లి నగరపంచాయతీలో కూడా 36మంది అభ్యర్థులు అనర్హత వేటుపడిన జాబితాలో ఉన్నారు. పెద్దపల్లి నగరపంచాయతీ అభ్యర్థులకు మాత్రం ఇంకా ఉత్తర్వులు రావాల్సి ఉంది.

రామగుండం నగరపాలక సంస్థ పాలక వర్గానికి 2014మార్చి 30న ఎన్నికలు జరిగాయి. టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, సీపీఐ, సీపీఎం తదితర పార్టీలు తమ అభ్యర్థులను ఎన్నికల బరిలో ఉంచాయి. పెద్ద ఎత్తున స్వతంత్రులు కూడా ఎన్నికల్లో పోటీ చేశారు. 50డివిజన్లకు గాను 512మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళిని ప్రకటించింది. ఒక్కో కార్పొరేటర్ అభ్యర్థి రూ.1.5లక్షల వరకు ఎన్నికల వ్యయం చేయవచ్చునని పేర్కొంది. అయితే వ్యయానికి సంబంధించి వివరాలు ఎప్పటికప్పుడు కార్పొరేషన్ కార్యాలయంలో నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వివిధ మండలాలకు చెందిన ఎంపీడీఓలు, ఇతర అధికారులను ఎన్నికల పరిశీలకులుగా నియమించింది. అభ్యర్థుల వ్యయంపై ఎప్పటికప్పుడు సంబంధిత బృందాలు వీడియో చిత్రీకరణ కూడా జరిపాయి. ఎన్నికల ఫలితాల ప్రకటన తరువాత కూడా పోటీ చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయ వివరాలను ప్రకటించాలని లేని పక్షంలో ఎన్నికల చట్ట ప్రకారం అనర్హత వేటు వేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల వ్యయం ప్రకటించని అభ్యర్థులకు నోటీసులు కూడా జారీ చేశారు. ఒక్కో అభ్యర్థికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. 512మంది అభ్యర్థులకు గాను ఎన్నికల్లో గెలిచిన 50మందితో పాటు మరో 99మంది తమ వ్యయ వివరాలను సమర్పించారు. మొత్తం 149మంది మాత్రమే ఎన్నికల వ్యయ వివరాలను ఎన్నికల అధికారులకు అందించారు. మిగతా 363మంది ఏ వివరాలను సమర్పించలేదు. మూడేళ్లుగా వారికి అవకాశం ఇచ్చారు. ఈ పరిణామాలను ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. ఎన్నికల వ్యయం వివరాలను ప్రకటించని 363మందిపై ఎన్నికల చట్టాల ప్రకారం కొరఢా ఝుళిపించింది. జూన్ 27, 2017 నుంచి మూడేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేసింది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ నుంచి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్నికల సెల్‌కు ఆదేశాలు వచ్చాయి. 363మంది అభ్యర్థులను మూడేళ్లపాటు నిషేధిస్తూ వ్యక్తిగత లేఖలను ఎన్నికల కమిషన్ పంపింది. ఈ లేఖలను జిల్లా ఎన్నికల సెల్ నుంచి రామగుండం మున్సిపల్ కమిషనర్‌కు పంపినట్టు యంత్రాంగం పేర్కొంటుంది. వారం రోజుల్లో అభ్యర్థులకు వారిపై వేటు వేస్తూ కమిషన్ ఇచ్చిన ఆదేశాల ప్రతులను వ్యక్తిగతంగా కానీ పోస్టల్ ద్వారా కానీ అందించనున్నారు.

అభ్యర్థుల ఇళ్లకు ఉత్తర్వులు..

ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేసిన అభ్యర్థులకు మున్సిపల్ కార్పొరేషన్ సదరు ఉత్తర్వులను పంపిణీ చేస్తుంది. కార్పొరేషన్ సిబ్బంది అభ్యర్థుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ ఉత్తర్వులు అందజేస్తున్నారు. అందుబాటులోలేని అభ్యర్థుల ఇళ్ల వద్ద అంటించి ఫొటో లు తీసుకురావాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

జాబితాలో ముఖ్య నేతలు.. ఆశావహులు...

ఎన్నికల కమిషన్ మూడేళ్ల పాటు నిషేధించిన జాబితాలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు ఉన్నట్టు సమాచారం. వీరిలో చాలా మంది రెండో స్థానంలో నిలిచిన వారు, 15 నుంచి 60ఓట్ల తేడాలతో ఓడిపోయిన వారు ఉన్నారు. మాజీ కౌన్సిలర్లు, టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ముఖ్య నేతలు కూడా ఉన్నారు. ప్రస్తుత పాలకవర్గానికి మరో రెండేళ్లు మాత్రమే పదవీకాలం ఉండడంతో వివిధ డివిజన్‌లలో ఇప్పటి నుంచే ప్రస్తుత కార్పొరేటర్లపై అసమ్మతిని లేవనెత్తి కొందరు నేతలు సమీకరణలు జరుపుతున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే తాము బరిలో ఉంటామంటూ డివిజన్‌లలో ప్రజలను కలుస్తున్నారు. రేపటి ఎన్నికలపై ఆశలు పెట్టుకున్నారు. కొందరు మేయర్ పీఠంపైనే గురి పెడుతున్నామంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు. అలాంటి వారు సైతం ఈ జాబితాలో ఉన్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం టీఆర్ఎస్‌లో నెలకొన్న విభేదాలతో మేయర్, ఎమ్మెల్యే శిబిరాల్లో ప్రస్తుత కార్పొరేటర్లతో పాటు స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన ఆశావహులు కూడా పార్టీ పదవులను ఆశిస్తూ తిరుగుతున్నారు. చాలా డివిజన్‌లలో గత ఎన్నికల్లో పోటీ చేసిన నాయకులే రేపటి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. వీరిలో మెజార్టీ నాయకులపై అనర్హత వేటు పడినట్టు తెలుస్తున్నది.

పెద్దపల్లిలోనూ 36మంది..

ఎన్నికల వ్యయం సమర్పించనందుకు అనర్హత వేటు పడిన జాబితాలో పెద్దపల్లి నగర పంచాయతీకి చెందిన వారు కూడా 36మంది ఉన్నారు. ఇప్పటికే వీరి జాబితా ఎన్నికల కమిషన్‌లో ఆమోదం పడినట్టు తెలుస్తున్నది. త్వరలోనే కలెక్టర్ కార్యాలయానికి ఆదేశాలు అందనున్నాయి. మొత్తంగా ఎన్నికల నియమావళి కొరఢా మొదటి సారిగా అభ్యర్థులపై పడింది. ఈ పరిణామాలు రాజకీయ పక్షాల్లో ప్రకంపనలు సృష్టించనున్నాయి.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేషన్ విఫలం

●రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన సీపీఐ ● కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



ర్యాలీగా తరలివస్తున్న సీపీఐ శ్రేణులు



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

కోల్‌సిటీ : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కార్పొరేషన్ అధికారులు విఫలమయ్యారని, కార్పొరేషన్ లంచాలకు అడ్డగా మారిందని ఆరోపిస్తూ గురువారం సీపీఐ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సీపీఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎం. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గట్టయ్య మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పడి మూడు సంవత్సరాలైనా ఏ ఒక్క అభివృద్ధి పని జరుగలేదన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాలువల్లో పూడిక తీయక పోవడంతో మురికి నీరు రోడ్లపై పారి ఈగలు, దోమలు వ్యాపించి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అన్ని డివిజన్లలో రోడ్లు శిథిలమైన అధ్వాన స్థితిలో ఉన్నాయన్నారు. కిందిస్థాయి అధికారులు లంచాలు లేనిదే పని చేయడం లేదన్నారు. టౌన్ ప్లానింగ్‌లో అవినీతి ఎక్కువగా జరుగుతుందన్నారు. అక్రమ లే అవుట్‌లపై చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ రుణాలు అసలైన లబ్ధిదారులకు రాలేదన్నారు. పైరవీకారులకు, కార్పొరేటర్లకు అనుచరులకు వచ్చాయన్నారు. ప్రతి పనికి పర్సంటేజీలంటూ కార్పొరేషన్‌ను పర్సంటేజీ వ్యవస్థగా నడిపిస్తున్నారన్నారు. టీ జంక్షన్ నుంచి పైవింక్లయిన్ వరకు వేసిన రోడ్డులో అవినీతి జరిగిందన్నారు. దీనిపై విచారణ జరిపించాలని, తైబజార్‌లో జరిగిన అవినీతిపై విచారణ చేయాలన్నారు. నగరంలో శానిటేషన్ పూర్తి స్థాయిలో పర్యవేక్షణ లోపం జరుగుతుందన్నారు. అయినప్పటికీ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పట్టించుకోవడ లేదన్నారు. నగరంలో ప్రధాన కాలువ చాలా చోట్ల కబ్జాకు గురైందని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌కు కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించాలని కోరారు.

అనంతరం 20 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందించారు. ధర్నాలో సీపీఐ జిల్లా కార్యదరి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి గోషిక మోహన్, తాళ్లపల్లి మల్లయ్య, వేల్పుల నారాయణ, రమేష్‌కుమార్, ఇజ్జగిరి రాజయ్య, మద్దెల దినేష్, మార్కపురి సూర్య, విజయ్, మద్దెల రామస్వామి, పడాల కనకరాజ్, ప్రమీలాదేవి, ఓదెమ్మ, అహ్మద్, మామిడి ఆగయ్య పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి

అంతర్గాం: రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపర్చాలని కోరుతూ గురువారం బ్రాంచ్ మేనేజర్ రాములును కలిసి కాంగ్రెస్ నాయకుడు గోలివాడ ప్రసన్నకుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలుక రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పారిశుధ్య కార్మికుల మెరుపు సమ్మె

కోల్‌సిటీ: పనిముట్లు, బట్టలు, సబ్బులు ఇవవడం లేదంటూ రామగుండం కార్పొరేషన్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్ వచ్చి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో పారిశుధ్య కార్మికులు సమ్మె విరమించారు. కార్పొరేషన్‌లో పని చేస్తున్న పారిశుధ్య సిబ్బందికి, చీపుర్లు, చెప్పులు, బట్టలు, పార, బట్టలు, కొబ్బరినూనె, బట్టల కూలీ ఇవ్వకుండా మొండి వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపిస్తూ పోచమ్మ మైదానం వద్ద పారిశుధ్య కార్మికులు విధులకు వెళ్లకుండా బైఠాయించారు. చీపుర్లు, బుట్టలు సరిగా లేవని, ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పనులకు వెళ్లమని బీష్మించుకూర్చున్నారు. దీంతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్ వచ్చి కార్మికులు నచ్చజెప్పారు. త్వరలోనే కొత్త చీపుర్లు, బుట్టలు, చెప్పులు, బట్టలు ఇస్తానని హామీ ఇవ్వడంతో కార్మికులు సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు మురళీధర్‌రావు పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న శానిటరి ఇన్‌స్పెక్టర్ కిశోర్

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

● గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న జడ్పీటీసీ, కేశోరాం జీఎం

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్ వర్కర్స్ క్లబ్‌లో మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశానికి జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, కేశోరాం జీఎం కే నాగేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసం, శారీర ధారుఢ్యానికి దోహద పడుతాయని తెలిపారు. ఆటల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్శవేని శ్రీనివాస్, ఎంఈఓ జింక మల్లేశం, హెచ్‌ఎం కే ముకుందం, ఎస్‌జీఎఫ్ కన్వీనర్, పీఈటీ శోరాణి, పలు పాఠశాలల హెచ్‌ఎంఎలు, పీఈటీ పాల్గొన్నారు.

జాతీయస్థాయి థాయిక్వాండోలో కేటీఎస్ విద్యార్థులకు పతకాలు



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

జ్యోతినగర్: ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి థాయిక్వాండో టోర్నమెంట్‌లో స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. వివిధ విభాగాలలో సాయిప్రణయ్, అరవింద్‌రెడ్డి, అరషద్, ఎం.డి.తాహ తహసీంలకు బంగారు పతకాలు వచ్చాయి. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ వినోద్ సింఘ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

రేపు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

లక్ష్మీనగర్: గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో శనివారం ఉదయం 11గంటలకు రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్ పోటీలకు ఎంపిక జరుగనున్నట్టు కరీంనగర్ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాడబోయిన సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. 1.1.2002 తరువాత జన్మించిన బాలబాలికలు ఈ పోటీలకు అర్హులని, ఆసక్తి ఉన్నవారు ఉదయం 10 గంటలలోపు ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, వయసు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేటలో ఈ నెల 19 నుంచి 22వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వివరాల కోసం 8886002888, 9848709603 నంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

యువకులను అభినందించిన ఆలయ ఫౌండేషన్

కళ్యాణ్‌నగర్: ఆంధ్రప్రదేశ్ అమలాపురం నుంచి వారణాసికి బైక్‌యాత్ర చేస్తున్న పవన్, సంతోష్‌లు గోదావరిఖని వెళుతుండగా వారి యాత్ర విజయవంతం కావాలంటూ గురువారం ఆలయ ఫౌండేషన్ సభ్యులు గౌతమినగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్, సంతోష్ మాట్లాడుతూ ఇండోర్ కలెక్టర్ నరహరి స్ఫూర్తితో ఈ యాత్రచేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కృష్ణమోహన్, పేరం రమేష్, ఐత దేవ, ఆకాశ్, దీక్షిత్, దుర్గ, సన్ని, ప్రభాకర్ ఉన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ



చిన్నారులకు మాత్రలు వేస్తున్న కార్పొరేటర్ బొంతల రాజేష్

కోల్‌సిటీటౌన్: జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం గోదావరిఖనిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. స్థానిక హనుమానగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి 17వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మక శైలజ హాజరై అల్బెండజోన్ మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మక రాజేష్, ఆరోగ్య కార్యకర్తలు రోజా, అనిత, కనకలక్ష్మి, షమీమ్, ఉపాధ్యాయులు మేజిక్ రాజా, సనా అల్తాఫ్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు వెంకటరమణ పాల్గొన్నారు.

అలాగే స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో నులి పురుగల నివారణ మందులు పంపిణీ చేశారు. స్థానిక 37వ డివిజన్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు నులిపురుగుల మందులను కార్పొరేటర్ బొంతల రాజేష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ అధ్యక్షుడు ముస్తాఫా, ముష్కె శ్రీనివాస్, పీక అరుణ్‌కుమార్, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లు సరిత, ఎం పద్మ, ఏ అనసూర్య, లత, పద్మజ, పీ పద్మ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: మండలంలో బసంత్‌నగర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రాణి ఆధ్వర్యంలో బసంత్‌నగర్ తెలుగు మీడియం, తక్కళ్లపల్లి హైస్కూల్, ఐఎంఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కేశోరాం సిమెంట్ కంపెనీ జీఎం కేఎన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మాత్రలు పంపణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్ రాము, హెల్త్ అసిస్టెంట్ సురేష్ కుమార్, ఏఎన్‌ఎం జ్యోతి, ప్రేమలత, సుజాత, రవీందర్ పాల్గొన్నారు.

అంతర్గాంలో..

అంతర్గాం: లింగాపూర్ గ్రామంలో గురువారం నులి పురుగుల నివారోత్సవాలను పురస్కరించుకుని సర్పంచ్ అర్శనపల్లి మల్లీశ్వరీ చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం, పోషకులు పాల్గొన్నారు.

బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా 27డివిజన్లు

● ప్రాథమిక ప్రకటన విడుదల చేసిన రామగుండం కార్పొరేషన్

కోల్‌సిటీ: రామగుండం కార్పొరేషన్‌లోని 27 డివిజన్లను బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా డివిజన్లుగా ప్రకటించినట్టు కమిషనర్ జాన్‌శామ్‌సన్ గురువారం ప్రాథమిక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేషన్‌లోని 6, 7 , 8, 9, 11, 12,14, 15, 16,17, 18, 19, 20, 21, 22, 23, 24, 25, 32, 34, 35, 36, 37, 38, 39, 40, 42, 47, 49 డివిజన్లలో మరుగుదొడ్లు లేని 543గృహాలకు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో మరుగుదొడ్లు నిర్మించామని తెలిపారు.

అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బందికి సరిపడా, పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడ సంఖ్యలో మరుగుదొడ్లు ఉన్నాయని, ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు, పాఠశాలల హెచ్‌ఎంలతో ధ్రువీకరణ పత్రాలు పొందినట్టు వివరించారు. డివిజన్‌లలో అన్నీ గృహాలకు మరుగుదొడ్లు ఉన్నాయని కార్పొరేటర్ల నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందామని, స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించామని సమాచారం అన్నీ డివిజన్ల మహిళా సమాఖ్యల్లో చర్చించి తీర్మానం పొందినట్టు తెలిపారు. ఈ తీర్మానాల ప్రకారం కార్పొరేషన్‌ను ప్రాథమికంగా బహిరంగ మలవిసర్జన రహిత పట్టణంగా ప్రకటించినట్టు తెలిపారు.

ఈ విషయంపై అభ్యంతరాలు, సలహాలు ఉంటే ఈ నెల 26లోపు రాతపూర్వకంగా కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని, అభ్యంతరాల పరిశీలన అనంతరం కార్పొరేషన్‌ను బహిరంగ మల విసర్జన రహిత పట్టణంగా ప్రకటించనున్నట్టు తెలిపారు.

స్వయం ఉపాధి రుణాలకు ఆహ్వానం

కోల్‌సిటీ: స్వయం ఉపాధి కార్యక్రమంలో భాగంగా రుణాలు పొందడానికి ఈనెల 20వ తేదిలోగా రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరఖాస్తులు సమర్పించాలని మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కమిషనర్ జాన్‌శామ్‌సన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వయంసహాయ సంఘాల సభ్యురాళ్లు, వారి కుటుంబ సభ్యులు, వికలాంగుల సంఘాల సభ్యులు, వీధి వ్యాపారులు ఈ రుణాలు పొందడానికి అర్హులని పేర్కొన్నారు. 18 నుంచి 50ఏళ్ళలోపు వయస్సు ఉన్నవారు అర్హులనితెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కోల్‌సిటీ: స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికి ఆసక్తి ఉన్న ఎస్‌సీ అభ్యర్థులు ఎస్‌సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం ఈ నెల 15లోగా మీ సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టంలో వివరాలు నమోదు చేసుకోవాలని రామగుండం కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కమిషనర్ జాన్‌శామ్‌సన్ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.2లక్షల లోపు సంవత్సర ఆదాయం, 21 నుంఇచ 50 సంవత్సరాల లోపు వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు తప్పని సరిగా ఆధార్‌కార్డు, తాజా ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. 1వ కేటగిరిలో లక్ష రూపాయల వరకు 80శాతం సబ్సిడీతో 157 యూనిట్లు, 2వ కేటగిరిలో రూ.2లక్షల వరకు 70శాతం సబ్సిడీతో 49 యూనిట్లు, 3వ కేటగిరిలో రూ.2లక్షల నుంచి రూ.10లక్షల వరకు రూ.5లక్షల గరిష్ఠ పరిమితికి లోబడి 60శాతం సబ్సిడీతో 23యూనిట్లు రామగుండం మండలం, మున్సిపల్ ప్రాంతానికి ఎస్‌సీ కార్యాచరణ ప్రణాళిక 2017-18 ప్రకారం కేటాయించినట్టు తెలిపారు. ఇందులో 33.5శాతం యూనిట్లు మహిళలకు కేటాయించేలా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు పేర్లు నమోదు చేసుకుని కార్పొరేషన్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

పోచంపాడ్‌కు తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

కమాన్‌పూర్ : ఎస్సారెస్పీ పునరుజ్జీవనంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్‌లో గురువారం జరిగిన కేసీఆర్ బహిరంగ సభకు మండలంలోని టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కమాన్‌పూర్ క్రాస్‌రోడ్డు వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సభకు బయలు దేరారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పిన్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, ఆడెపు రమేష్, వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, నాయకులు ఇనగంటి రామారావు, ఇంథియాజ్, గుర్రం లక్ష్మిమల్లు, తాటికొండ శంకర్, మేడగోని విజయ్, పొన్నం శ్రీనివాస్, నీలం శ్రీనివాస్, తోట వీరయ్య, వెంగలి రాజయ్య, ఆకుల బాపు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రామగిరిలో..

మంథని(రామగిరి): ఎస్సారెస్పీ పునరుజ్జీవ ఆధునీకరణ పనుల శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి రామగిరి మండలంలోని కల్వచర్ల, సెంటినరీ కాలనీ, రామయ్యపల్లే, లద్నాపూర్ గ్రామాల్లోని టీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్ళారు. వారిలో స్థానిక సర్పంచ్ రేండ్ల అశోక్, కొట్టేరమేశ్, మల్యాల మోహన్, సదానందం, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

ముత్తారంలో..

ముత్తారం: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవనంలో భాగంగా పోచంపాడ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఎంపీపీ అత్తె చంద్రమౌళి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బహిరంగ సభకు బయలుదేరారు. మంథని ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలలో వారు బయలుదేరారు.



మంథని నుంచి పోచంపాడ్‌కు తరలిన టీఆర్ఎస్ శ్రేణులు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట డీటీఎఫ్ నిరసన

మంథని: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్), ఐక్య ఉపాధ్యా య, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ నాయకులు బెల్లంకొండ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ఉద్యోగులకు ఉన్న కనీస భద్రతను ప్రభుత్వాలు తొలగించడం శోచనీయమన్నారు. వృద్ధాప్యంలో కనీస ఆసరాగా ఉన్న పాత పెన్షన్‌ను నిర్మూలించడం అప్రజాస్వామికని అన్నారు. తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లా యిస్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగం శ్రీనివాస్ మాట్లాడుతూ 2004 నుంచి అమలవుతున్న ఈ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఉద్యోగులకు కనీస సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ఆర్డీవో బైరం పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమలో డీటీఎఫ్ నాయకులు సాగర్, కుమార్, ప్రసుమతి, అరీఫొద్దీన్, రవీందర్, రాజబాబు, పరంజ్యోతి, సురేష్, సహేందర్, పద్మ, రాజమణి, రాజ్‌పవన్, భీంసేన్, శంకరయ్య, శరత్, లక్ష్మణ్, రాజశేఖర్, రాజేష్ పాల్గొన్నారు.



ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న డీటీఎఫ్ నాయకులు

నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ



విద్యార్థులకు మాత్రల పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

కమాన్‌పూర్: నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం విద్యార్థులకు అల్బేం డజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నోడల్ ఉపాధ్యాయులు ఎన్.యేసుదాసు విద్యార్థులకు నులిపురుగులతో కలిగే అనా రోగ్య సమస్యలను వివరించారు. ఒకటి నుంచి 19 సంవ త్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా అల్బేండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ ప్రధానోపాధ్యాయులు సరళ, ఉపాధ్యాయులు జీ. సాయిరెడ్డి, వీ. సత్యనారాయణ, వైదాధికారిని రజని, వందన, సీతాబాబు, సుధాకర్ అశ్వాత్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ యూనిట్లు మంజూరు

ముత్తారం: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మండలానికి 14 సబ్సిడీ యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. వ్యక్తిగతంగా మంజూరుచేసే ఈ యూనిట్ల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థులు 15వ తేదీలోగా ఎంపీడివో కార్యాలయంలో లేదా మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రా బ్యాంకు బేగంపేట-5, ఆంధ్రా బ్యాంకు మంథని-2, కేడీసీసీబి మంథని-2, ఎస్‌బిఐ మంథని-3, ఎస్‌బిహెచ్ ముత్తారం-2 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. 21 నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగి వార్షిక ఆదాయం రూ.1.50లక్షలలోపు ఉన్నవారు మీసేవా కేంద్రంలో కుటుంబంలో ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మంజూరైన యూనిట్లలో 33.5శాతం మహిళలకు రిజర్వేషన్ ఉంటుందన్నారు.

మైదంబండలో పోచమ్మ కొలుపులు

ముత్తారం: మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీ పరిధిలో పోచమ్మ కొలుపులు నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బొడ్రాయిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్థులు తమ కుటుంబ సమేతంగా గ్రామ సమీపంలో వన భోజనాలకు వెళ్లారు.

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన వెంకటచైతన్య

మంథని: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వెంకట చైతన్య గురువారం బాధ్యతలను స్వీకరించారు. 2013 నుంచి ఇన్‌చార్జి ఎంపీడీవోగా వ్యవహరించారు. బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. నూతన ఎంపీడీవో వెంకటచైతన్యకు ఎంపీపీ ఏగోళపు కమలశంకర్‌గౌడ్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

శుద్ధనీటి కోసం కార్మికుల పడిగాపులు

మంథని(రామగిరి): సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ సమయపాలన పాటించకపోవడంతో కార్మికులకు గంటలపాటు పడిగాపులు తప్పడం లేదు. కార్మికుల కుటుంబాలకు శుద్ధ నీటిని అందించే క్రమంలో అట్టహసంగా ప్రారంభించిన ఆర్వో ప్లాంట్ నీటికోసం రోజు గంటల తరబడి నిల్చునే పరిస్థితి ఉందని గురువారం స్థానిక కార్మికులు ఆరోపించారు. సమపాలన పాటించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో నిత్యం కార్మికులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు వాపోయారు. దీనిపై యాజమాన్యం దృష్టి సారించి సమయాపాలన పాటించే విధంగా చర్యలు తీసుకొవాలని కార్మిక కుటుంబాలు డిమాండ్ చేశారు.

అధికారుల సమీక్ష సమావేశం

మంథని(సెంటినరీకాలనీ): సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లకు చెందిన అధికారులతో జీఎంలు రాజేందర్ రెడ్డి, వీరారెడ్డిలు గురువారం సాయంత్రం కాన్ఫరెన్స్‌హల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. డివిజన్‌లలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం శ్రీనివాస్, ఏజీఎంలు టీవిరావు, శ్రీధర్, ప్రాజెక్టు అధికారులు వీరాస్వామి, శ్రీనివాస్‌రావు, రఘుకుమార్, డీజీఎం దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, పద్మరాజు, ఎస్ఎస్‌వో లక్ష్మినారాయణలు పాల్గొన్నారు.

ప్రాజక్టుల పురోగతి పై డైరెక్టర్(పీపీ) వీడియో కాన్ఫరెన్స్

మంథని(రామగిరి): సింగరేణి సంస్థలోని ప్రాజెక్టుల్లో పురోగతికి తీసుకోవాల్సిన అంశాలపై గురువారం సింగరేణి డైరెక్టర్(పీపీ) భాస్కర్‌రావు ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లకు చెందిన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రాజెక్టుల్లో ఉత్పత్తికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం రాజేందర్ రెడ్డి, ఏపీఏ జీఎం వీరారెడ్డి, ఏజీఎం టీవిరావు, ఏరియా సర్వే ఆఫీసర్ రవీందర్, సివిల్ పద్మరాజు, కంప్యూటర్ ప్రొగ్రామర్ రజనీ తదితరులు పాల్గొన్నారు.

మండల అధికారుల ఫోన్ నంబర్లు

మంథని

ఆర్డీవో	7995070705
తహసీల్దార్	7995070741
సీఐ	9440795150
ఎస్ఐ	9440795159
ఎంపీడీవో	9989930744
ఎంఈవో	9490863482
ఈజీఎస్ఏపీవో	7095516073
ఐకేపీ ఏపీఎం	9652404942
ఐబీ జేఈ	9959651148
ఆర్టీసీ డీఎం	9959225923
డాక్టర్	9160305534
పీఆర్ ఏఈ	9703608343

ముత్తారం

తహసీల్దార్	7995070745
ఎంపీడీవో	7095516583
వైద్యాధికారి	8897962423
విద్యాధికారి	8897402224
ఐకేపీ ఎపీఎం	9652404996
ఏపీవో	7095515949
వ్యవసాయ అధికారి	7288894159
ఎస్ఐ	9440795162
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	7995660458

కమాన్‌పూర్

తహసీల్దార్	7995070737
ఏవో	7288894158
ఎంఈవో	9490126521
ఎస్సై	9440795158
పశువైద్యాధికారి	7330848480
వైద్యాధికారి	9963217732
ఎంపీడీవో	9989930738

రామగిరి

తహసీల్దార్	9440526344
ఏవో	7013366737
ఏఈ	8333923883
ఏంఈవో	9912232062
ఎస్ఐ	9948533656
ఆర్జీ-3 జీఎం	9491144266
ఏపిఏ జీఎం	9491144295
ఎస్‌వోటూ జీఎం	9491144335

పోచంపాడ్ సభకు తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

లక్ష్మీనగర్: నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు రామగుండం, గోదావరిఖని నుంచి టీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. సుమారు 20 బస్సులలో, ఇతర వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు దీటి బాలరాజు, ఫ్లోర్ లీడర్ మారుతి ఆధ్వర్యంలో జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, నాయకులు పెద్దంపేట శంకర్, కార్పొరేటర్లు శివానందం, కుంట సాయి, చుక్కల శ్రీనివాస్, మేరుగు నరేష్, నాయకులు ఉల్లంగుల రమేష్, నన్ని, గంగరాజు తరలివెళ్లారు.

అలాగే స్థానిక ప్రధాన చౌరస్తా నుంచి టీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కోదాటి తిరుపతి, నాయకులు బక్కి కిషన్, సింహాచలం రత్నాకర్, బొల్లెన శ్రీధర్, జలపతి, అజీం, బిక్షపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తరలివెళ్లారు. కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పోచంపాడుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో తోడేటి శంకర్‌గౌడ్, దుర్గం రాజేశం, నూతి తిరుపతి ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీలో..

యైటింక్లయిన్‌కాలనీ: పోచంపాడ్‌లో కేసీఆర్ సభకు కాలనీ నుంచి టీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లాయి. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్ స్టాలిన్‌గౌడ్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి కార్యకర్తలతో కలిసి పోచంపాడ్ సభకు వెళ్లారు. సభకు వెళ్లిన వారిలో దుర్గంరాజేషం, మేడి సది, మొగిలి, ముష్కు శ్రీనివాస్, గట్టయ్య, పులి రాకేష్, బాలరాజు, వాసాల రమేష్, తాజుద్దీన్, సురేందర్ ఉన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న టీఆర్ఎస్ శ్రేణులు, పోచంపాడ్‌కు వెళుతున్న నాయకులు

అంతర్గాంలో..

అంతర్గాం: రామగుండం జడ్పీటీసీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో రామగుండం పట్టణం, అంతర్గాం, పాలకుర్తి మండలాల గ్రామాల నుంచి భారీగా టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో పోచంపాడుకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మహ్మద్, బద్రి రాజు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: పోచంపాడులో సీఎం కేసీఆర్ సభకు పాలకుర్తి మండల నుంచి పెద్ద సంఖ్యలో టీఆర్ఎస్ శ్రేణులు గురువారం తరలివెళ్లారు. ఎంపీపీ ఆడెపు రాజేశం, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, సర్పంచ్, ఎంపీటీసీలు పొన్నం లతసత్తయ్య, దేవానందు రాజమొగిలి, ఎర్రం స్వామి, ఎల్లంకి శ్రీనివాస్, బొడ్డు రాయమల్లు, కరీం, మేకల నర్సయ్య, ఫయాజ్ తదితరులు వెళ్లారు.

నల్ల బ్యాడ్జీలతో హెచ్ఎంఎస్ నిరసన



కార్మికులకు నల్లబ్యాడ్జీలు పెడుతున్న హెచ్ఎంఎస్ నాయకులు

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపిస్తూ గురువారం హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆర్జీ-1 జీడీకే 2ఏ గనిపై యూనియన్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ యాజమాన్యం పారిశ్రామిక సంబంధాలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తుందని ఆరోపించారు. చట్టాలను ధిక్కరిస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా నాయకుల బదిలీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె రాజయ్య, ఎస్. రాజయ్య, స్వామి, సత్తయ్య, రాజేంద్రప్రసాద్, పాపారావు, హనుమాన్లు పాల్గొన్నారు.

అవయవదానానికి అంగీకారం

కళ్యాణ్‌నగర్: తాము మరణించిన అనంతరం అవయవాలు మట్టిపాలు కావద్దంటూ దంపతులు అవయవదానం చేయడానికి ముందుకొచ్చారు. గోదావరిఖని ఎల్‌బీనగర్‌లో నివాసముండే సింగరేణి కార్మికుడు రెడ్డి సమ్మయ్య, లక్ష్మి దంపతులు వారి మరణానంతరం అవయవాలు తీసుకోవాలని సదాశయ ఫౌండేషన్‌కు అంగీకార పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య, లక్ష్మి మాట్లాడుతూ తాము మరణించిన తరువాత మా అవయవాలతో నలుగురి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే మా ఆకాంక్ష అని, సదాశయ ఫౌండేషన్ ద్వారా మా కోరిక తీరిందన్నారు. దంపతులు అవయవదానం చేయడానికి ముందుకు రావడంపై జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, భాస్కర్, సుధీర్, చంద్రమౌళి, మల్లేష్, కైలాసం అభినందించారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ దంపతులకు అభినందన పత్రం, ఐడీ కార్డు అందజేశారు.

ఆర్ఎఫ్‌సీఎల్‌లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

- సీజీ మల్హోత్రను కలిసిన కార్మిక సంఘం నాయకులు

కోల్‌సిటీ: ఆర్ఎఫ్‌సీఎల్‌లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలంటూ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీపీసీలోని వీవీపీ గెస్ట్‌హౌస్‌లో ఆర్ఎఫ్‌సీఎల్ సీఈఓ మల్హోత్రను కలిసి వినతి పత్రం అందజేశారు. కాంట్రాక్టు కార్మికులకు జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఎఫ్‌సీఐ మాజీ కాంట్రాక్టు కార్మికులను పనికి తీసుకోవాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన సీఈఓ మల్హోత్ర, జీఎంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టు సీఐటీయూ కార్యదర్శి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా శంకరయ్య, పాషా, మొగిలి, రాజేశ్వర్, నర్సయ్య, దస్తగిరి, కార్తీక్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

14న కృష్ణాష్టమి వేడుకలు

కళ్యాణ్‌నగర్: ఈనెల 14న కృష్ణాష్టమి సందర్భంగా గోదావరిఖని మార్కండేయకాలనీలోని కృష్ణ ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు సుందర సత్సంగ కమిటీ తెలిపింది. 12న అభిషేకం, శ్రీవారి రథోత్సవం, నగర సంకీర్తన, ఊరేగింపు, 13న గోమాత పూజ, 14న కృష్ణాష్టమి, స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, అర్చనలు, మహా నైవేద్యం, లక్ష తులసీదళార్చన పూజలు ఉంటాయని, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

టీఆర్ఎస్ పట్టణ కార్యదర్శిగా ప్రకాష్



జ్యోతినగర్: టీఆర్ఎస్ జ్యోతినగర్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పసుల ప్రకాష్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తనను ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, టీఆర్ఎస్ సీనియర్ నాయకులకు ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్‌టీయూ కార్యవర్గం ఎన్నిక



ఎస్.తిరుపతి

జ్యోతినగర్: పీఆర్‌టీయూ రామగుండం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీటీఎస్ జడ్పీ స్కూల్ ఆవరణలో బుధవారం రాత్రి నిర్వహించిన పీఆర్‌టీయూ మండల సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ అసోసియేట్ అధ్యక్షుడిగా ఖాజిపల్లి స్కూల్ హెచ్ఎం సబ్బని తిరుపతి, అధ్యక్షుడిగా ఇరుగురాల ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కళాశాలల బంద్ విజయవంతం

కోల్‌సిటీటౌన్: ఏబీవీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన కళాశాలల బంద్ గురువారం గోదావరిఖనిలో విజయవంతం అయ్యింది. బంద్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు పాల్గొన్నాయి. ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తిరుగుతూ ప్రభుత్వ కళాశాలలను బంద్ పెట్టించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిమ్మతి వేణు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం విద్యార్థులే కీలక పాత్ర పోషించారని, ఎంతో మంది విద్యార్థుల బలిదానాల వల్ల రాష్ట్రం ఏర్పడిందన్నారు. విద్యార్థుల ప్రాణత్యాగాలతో వచ్చిన రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియాంబర్స్‌మెంట్‌రాక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియాంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. టీఎస్‌పీఎస్‌సీ అవకతవకలకు కారణమైన చైర్మన్ ఘంటా చక్రపాణిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, వివేక్, మహేష్, ప్రశాంత్‌రాజ్, చైతన్య, వినోద్, శ్రావణ్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న రియాజ్ అహ్మద్

లక్ష్మీనగర్: గోదావరిఖని తిలక్‌నగర్‌లోని జాడి దుర్గయ్య ఎడ్యుకేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్‌లో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, కాంగ్రెస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొంతల రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. కరీంనగర్‌కు చెందిన మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రి వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులు వారి పిల్లలకే కాకుండా ఈ ప్రాంతంలోని అన్నివర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు వంశీ, శివకుమార్, సందీప్, రజని, నిర్మల, ట్రస్ట్ డైరెక్టర్ మీర్జా ఆజాంబేగ్, ఫ్యాకల్టీ సంతోష్, భగత్, ప్రశాంత్, శ్రీరాం, నాయకులు ఎండీ ముస్తాఫా పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజేష్	:	లై
ఊర్వశి	:	జయజానకినాయక
శ్రీనివాస	:	నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక	:	ఫిదా

నీతి కథలతో విద్యార్థుల్లో నైతిక విలువలు

ఓదెల: నీతి కథల వల్ల విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందుతాయని సర్పంచ్ ఆకుల మహేందర్ అన్నారు. గురువారం ఓదెల జడ్పీ ఉన్నత పాఠశాలలో మిషన్ ఎథిన్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేశిపెద్ది నర్సింహారాజు విద్యార్థులకు నీతి కథల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబ బాంధవ్యాలు దూరం కావడం, ఆధునిక పోకడల వల్ల విద్యార్థులు నీతి కథలకు దూరం అవుతున్నారని తెలిపారు. పోటీలో పాల్గొన్న విజేతలకు ఆయన బహుంతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికిరి బొంగోని లింగయ్య, ఫౌండేషన్ నిర్వాహకులు శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో అస్తవ్యస్తంగా పారిశుధ్యం

- డ్రైనేజీల్లో నిండిన మురుగునీరు
- ఇళ్ల మధ్యనే పేరుకుపోయిన చెత్తాచెదారం
- ఇబ్బందుల్లో ప్రజలు



డ్రైనేజీలో నిలిచిన నీరు



ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్తాచెదారం

ధర్మారం :మండల కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ఇళ్ల నుంచి వచ్చే నీరు డ్రైనేజీ లోనే నిలిచిపోతోంది. డ్రైనేజీల్లో మురుగు నీరు సక్రమంగా ప్రవహించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ పాలకవర్గానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహాల మధ్యనే చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో డ్రైనేజీల్లో మురుగునీరు నిండి, చెత్తా చెదారం ఎక్కడికక్కడ ఉండటంతో ప్రజలు దుర్వాసనను భరించలేకపోతున్నారు. ఈ వాసనకు పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రజలు అంటువ్యాధులకు గురవుతున్నారు. అన్ని గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం మెరుగుపర్చాలని జిల్లా పంచాయతీ అధికారి కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఈ గ్రామంలో మాత్రం అమలుకావడం లేదు. తమ సమస్యలను సర్పంచ్ కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మజీద్ ఏరియాలో డ్రైనేజీ అస్తవ్యస్థంగా మారడంతో ఎక్కడిక్కడే మురుగు నీరు నిలుస్తోంది. ఈ విషయమై పంచాయతీకి కాలనీవాసులు విన్నవించారు. కానీ ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఓ ప్రైవేట్ డిగ్రీ కళశాల వెనుకాలో రోడ్డు కింది భాగంలో సిమెంట్ రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో రోడ్డు దెబ్బతినే అవకాశం ఉంది. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో మార్కెట్ ఎదురుగా ఉన్న పైపులో మట్టి పేరుకు పోవడంతో ఎస్సీ కాలనీ వైపు మురుగు నీరు నిలిచిపోయింది. ఇక్కడ కూడా దుర్వాసన వెదజల్లుతోంది. ఈ వాసనకు అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డ్రైనేజీల్లో నిలిచిన మురుగునీటిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రజలు కోరుతున్నారు.

దుర్గంధం వస్తోంది
- తిరుపతిరావు



ధర్మారంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాల వెనుకలో గృహాల నుంచి మురుగు నీరంతా రోడ్లపై ప్రవహిస్తోంది. చెత్తా చెదారం కూడా గృహాల మధ్యనే ఉండడం వల్ల పందుల స్వైరవిహారంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో చాలా ఇబ్బంది పడుతున్నాం. అధికారులు చర్యలు తీపుకోవాలి.

అనారోగ్యానికి గురవుతున్నాం
- శ్రీనివాస్



గ్రామంలో అసంపూర్తిగా డ్రైనేజీలు నిర్మించి వదిలేశారు. డ్రైనేజీల నుంచి దుర్వాసన రావడంతో అనారోగ్యానికి గురవుతున్నాం. డ్రైనేజీల్లో సీల్టు పేరుకుపోయి ఉంది. రాష్ట్ర రహదారిపై ఇరువైపుల నిర్మించిన డ్రైనేజీలు సీల్టుతో నిండిపోయింది.

చర్యలు తీసుకోవాలి
- రవీందర్‌శెట్టి, లయన్స్ క్లబ్ సభ్యుడు



పారిశుధ్యంను మెరుగుపరిచి అంటువ్యాధులు ప్రబలకుండ చర్యలు తీసుకోవాలి. డ్రైనేజీల్లోని మురుగు నీరు రోడ్డుపై ప్రవహించడం వల్ల ఈగలు, దోమలు విపరీతంగా ఉండి అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. చిన్న పిల్లలు జ్వరాల బారీన పడుతున్నారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

ఓదెల: మండలంలోని గూడెం గ్రామంలో గురువారం పిడుగుపాటుకు తిప్పారపు సమ్మయ్య అనే రైతుకు చెందిన ఎద్దు మృతి చెందింది. ఆకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తున్న సమయంలో కంచెలో మేస్తున్న ఎద్దు పక్కన పిడుగు పడడంతో అక్కడే మృతి చెందిందని, దీంతో 50 వేల రూపాయల వరకు నష్టపోయానని రైతు సమయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రస్తుతం వరినాట్ల సమయంలో ఎద్దు మృతి చెందడం వ్యవసాయ పనులు చేసుకునే పరిస్థితి లేదన్నారు. తనకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరాడు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా సత్తయ్య

ఓదెల: ఓదెల మండల ఇన్‌చార్జీ ఎంపీడీఓగా సత్తయ్య నియామకమయ్యారు. హరితహారం అమలు, కనగర్తిలో జాబ్ కార్డుల జారీలో తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో బుధవారం ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఎంపీడీఓ రవీందర్, ఏపీఓ సదానందంను సస్పెండ్ చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఇక్కడ ఈసీగా కొనసాగుతున్న శ్వేతను ఏపీఓ బాధ్యతలు అప్పగించారు. ఈవోపీఆర్డీగా కొనసాగుతున్న సత్తయ్యను ఇన్‌చార్జీ ఎంపీడీఓగా నియమించారు. ఈ మేరకు గురువారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.

పోచంపాడ్‌కు తరలిన టీఆర్ఎస్ శ్రేణులు



ఎలిగేడు నుంచి పోచంపాడుకు వెళ్తున్న టీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి : పోచంపాడ్ వద్ద సీఎం కేసీఆర్ చేపట్టిన భారీ బహిరంగ సభకు గురువారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. పోచంపాడ్ ప్రాజెక్టు పునర్ నిర్మాణ పనులతో ఉత్తర తెలంగాణలోని రైతుల భూములు పచ్చని పంటలతో కళకళలాడనున్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని నల్ల మనోహర్ రెడ్డి అన్నారు. ఇందులో మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, వైస్ చైర్మన్ కంది చొక్కారెడ్డి, కొట్టె రాజయ్య, ఎంపీటీసీ కాసర్ల రాజు, కందుకూరి సంజీవ్, తాటిపెల్లి రాజలింగం, మంకాళి మొండయ్య, కొమ్మ కొమురయ్య రైతులు తరలి వెళ్లారు.

ఎలిగేడులో..

ఎలిగేడు : ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన టీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, రైతులు, వార్డు సభ్యులు పోచంపాడ్‌లో జరిగే ఎస్సారెస్పీ పునరుజ్జీవన సభకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవ్వంపెల్లి లక్ష్మి, దుర్గయ్య, జడ్పీటీసీ పడాల తార, పర్శగౌడ్, టీఆర్ఎస్ నాయకులు తానిపర్తి మోహన్ రావు, ప్రవీణ్, రాజు, మహేందర్, రాజు, వెంకటేశ్వర్లు, రమేష్ గౌడ్, తదితరులు వెళ్లారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్ : ఎస్సారెస్పీ పునరజ్జీవన పథకానికి శ్రీకారం చుట్టడంలో భాగంగా గురువారం పోచంపాడ్‌లో జరిగిన సీఎం కేసీఆర్ సభలో పాల్గొనేందుకు మండలంలోని టీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. మండలంలోని 23 గ్రామాలకు బస్సులను పంపడంతో రైతులు కూడా వెళ్లారు. టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు కమల, దయాకర్ రావు, నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, శ్రీగిరి శ్రీనివాస్, పడాల అజయ్, సూర శ్యామ్, గట్టు శ్రీనివాస్ గౌడ్, బాపన్న, సంజీవ రెడ్డి, రమేష్, సంపత్, అనిత, రాజమల్లయ్య, చంద్రమౌళి, రాజకొమురయ్య, సతీష్, రవి, తదితరులు తరలి వెళ్లారు.

ధర్మారంలో..

ధర్మారం : నిజామాబాద్ జిల్లా పోచంపాడ్‌లో జరిగే కేసీఆర్ బహిరంగ సభకు గురువారం మండలం నుంచి టీఆర్ఎస్ శ్రేణులు, స్వశక్తి సంఘాల సభ్యులు ఆర్టీసీ బస్సుల్లో తరలివెళ్లారు. టీఆర్ఎస్ కార్యకర్తలకు 50 ఆర్టీసీ బస్సులు కేటాయించగా, మరో 20 బస్సులను స్వశక్తి మహిళలకు అప్పగించారు. గ్రూపు నుంచి ఇద్దరు చొప్పున సభకు రావాలని అధికారులు ఆంక్షలు విధించడంతో సీఏలు ఇంటింటికి తిరిగి మహిళలను తరలించారు. కాగా మండలంలోని దొంగతుర్తిలో టీఆర్ఎస్ కార్యకర్తలు ఆర్టీసీ బస్సుల కోసం నిరీక్షించారు. ఉదయం బస్సులు పంపించకపోవడంతో అక్కడి కార్యకర్తలు టీఆర్ఎస్ నాయకులపై ఆగ్రహించారు.

యువజన సంఘాల సమితి అధ్యక్షుడిగా రాకేష్

సుల్తానాబాద్ : యువజన సంఘాల సమితి మండల అధ్యక్షుడిగా సుగ్లాంపల్లికి చెందిన మామిండ్ల రాకేష్‌ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పి విజయ్ కుమార్ తెలిపారు. తన నియమాకానికి కృషి చేసిన జాతీయ యువజన అవార్డు గ్రహీతలు శంకర్, కొండ రవి, జిల్లా నేతలు విజయ్, సతీష్, మల్లికార్జున్‌కు రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

కరాటే కోచ్‌కు చేయూత

సుల్తానాబాద్: అనారోగ్యంతో బాధపడుతున్న కరాటే కోచ్ లక్ష్మణ్‌కు టీటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తానిపర్తి తిరుపతి రావు చేయూతనిచ్చారు. ఉమ్మడి జిల్లాలోని యువకులకు, విద్యార్థులకు కరాటేలో శిక్షణ ఇచ్చిన లక్ష్మణ్ గత కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో స్పందించిన తిరుపతి రావు స్పందించి లక్ష్మణ్ కుటుంబానికి నెలనెలా మందుల కోసం వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. అందులో భాగంగా గురువారం వారి ఇంటికి వెళ్లి ఫౌండేషన్ ప్రతినిధులు కాసర్ల మధుసూదన్ రెడ్డి, ఆకలి రాజేశం, సల్వాజీ తిరుమల్ రావు తదితరులు అందించారు.

'బలవంతంగా సభకు తరలించారు'

ధర్మారం : నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ బహిరంగ సభకు స్వశక్తి మహిళలను, ఫీల్డు అసిస్టెంట్లను బలవంతంగా ఆర్టీసీ బస్సుల్లో తరలించారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలను మూసివేయించి వారి బస్సులను టీఆర్ఎస్ కార్యకర్తలను తరలించాడానికి వినియోగించారన్నారు. ఎక్కువ బస్సులను టీఆర్ఎస్ కార్యకర్తలను తరలించడానికి ఉపయోగించడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. కేసీఆర్ అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారని, త్వరలోనే ఆయనకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఏదుల్లా అంజయ్య, కాంపెల్లి పోచయ్య, బెక్కం జనార్ధన్, ఆవుల వేణు, నాగరాజు, గోవింద్, భూమేష్, సంతోష్, మల్లేశం పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

కాల్వశ్రీరాంపూర్: పత్తిలో లింగాకర్షక ఎరల ఏర్పాటు చేయడం వల్ల పత్తి పంటను ఆశించే చీడ, పీడలను నివారించవచ్చని ఏఓ కమలాకర్ తెలిపారు. మండల కేంద్రమైన కాల్వశ్రీరాంపూర్‌లో పత్తి పంటలను పరిశీలించి లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేయడం వల్ల పత్తి పంటకు రక్షణ కల్పించవచ్చని రైతులకు సూచారు. ఈ కార్యక్రమంలో ఏఇఓల సంధ్య, రాజు, పూర్ణచందర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నులి పురుగుల మాత్రల పంపిణీ



విద్యార్థులకు నులి మాత్రలు వేస్తున్న ఉపాధ్యాయులు

ఎలిగేడు: మండలంలో నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు నులి పురుగుల నివారణ మాత్రలను వేశారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల విద్యార్థులకు మాత్రలు వేయవచ్చని హెల్త్ సూపర్‌వైజర్ గంగమరాజు తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలను వైద్య సిబ్బంది గురువారం పంపిణీ చేశారు. పీహెచ్‌సీ నర్సు దయామణి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్ : స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఇఓ రామగిరి నర్సింగం, ప్రధానోపాధ్యాయురాలు కరుణాదేవి మాత్రలు అందజేశారు. పూసాలలో సర్పంచ్ లంక శంకర్ మాత్రలు పంపిణీ చేశారు.

గులాబీ రంగు పురుగుపై రైతులను అప్రమత్తం చేయండి

కలెక్టరేట్ : జిల్లాలో ఆశించిన మేరకు వర్షాలు పడనందున పత్తి పంటకు ఆశించిన గులాబీ రంగు పురుగుల విషయమై రైతులను అప్రమత్తం చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి తిరుమల ప్రసాద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం కూడా నమోదు కాలేదన్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 42,060 హెక్టార్లకు గాను వ్యవసాయ బావుల కింద 35,231 హెక్టార్లలో వరి నాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ఆగస్టు 15లోపు మిగతా పంటలు పూర్తవుతాయన్నారు. వర్షాలు ఆలస్యంగా కురుస్తున్నందున వరి నారు ముదురుతున్నదన్నారు. ఈ క్రమంలో ఒక కుదురుకు 5,6 మొనలు ఉండేటట్లుగా నాటుకోవాలని, అదనపు నత్రజని వేసుకోవాలని సూచించారు. బావుల్లో ఉన్న నీటికి అనుగుణంగా పంటకు నీటి తడులు వేసుకోవాలన్నారు. కీలకంగా మూడు దశల్లో వేయాలన్నారు. నాట్లు వేసేటప్పుడు 30 రోజుల తర్వాత, పిలక వేసేటప్పుడు మరో నెల రోజుల తర్వాత చిరు పొట్ట దశలో నీరు అవసరముంటాయని, ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. 24 గంటలు కరెంటు సరఫరా అవుతున్నందున నీరు వృథా కాకుండా చూడాలని, రైతులందరూ సమష్టిగా వానకాల వరి పంటలను బావుల నీటితోనే పూర్తి చేసుకోవాలన్నారు. ఈ ఖరీఫ్ పంటలో సాగవుతున్న పత్తి పంటకు గులాబీ రంగు పురుగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను దీనిపై అప్రమత్తపర్చాలని ఆయన వ్యవసాయ శాఖాధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఈ పురుగు వల్ల కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పత్తి వేసిన రైతులకు నష్టం జరిగిందన్నారు. మన జిల్లాలో దీనిని నివారించాలన్నారు. ఈ పురుగు గత సంవత్సరం పత్తి నుంచి కూడా వస్తుందని, ఏడు నెలల పాటు దాగి ఉండే సామర్థ్యం ఈ పురుగులకు ఉంటుందని పేర్కొన్నారు.

ఇన్‌స్పైర్ మనాక్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి కల్చరల్: జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 2017-18 విద్యా సంవత్సరానికి గాను ఇన్‌స్పైర్ మనాక్ అవార్డుకు ఈ నెల 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని విద్యా శాఖ కమిషనర్ జి. కిషన్ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఎస్‌ఇఆర్‌టీఇ సంచాలకులు బి.శేషుకుమారి, డాక్టర్ ఎస్.సురేష్ బాబులతో కలిసి ఆయన అన్ని జిల్లా విద్యాధికారులు, నోడల్ అధికారులు, సైన్స్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాల వివరాలను తక్షణమే రాష్ట్ర కార్యాలయానికి పంపిస్తే అదనపు తరగతి గదుల అవసరం మేరకు మంజూరు చేస్తామన్నారు. ఈ నెల చివరికల్లా చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి పేరు ఉండేలా నమోదు చేయాలన్నారు. యూనిఫామ్‌లను అన్ని పాఠశాలలకు చేరాయా, లేదా అనే విషయాన్ని ధ్రువీకరించాలన్నారు. 400 మందికి పైబడి విద్యార్థులున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు ఇన్‌స్పైర్ మనాక్ అవార్డుల కోసం అటల్ టింకరింగ్ ల్యాబ్, నీతి అయోగ్ వెబ్‌సైట్‌లో తమ వివరాలు ఆగస్టు 15లోగా పొందుపర్చాలన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో డీఈవో వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి టి.వేణు మనోహకర్, జిల్లాసైన్స్ అధికారి బి. రవినందన్ రావు పాల్గొన్నారు.

కళాశాలల దిష్టిబొమ్మ దహనం

కలెక్టరేట్: విద్యార్థి మృతి చెందిన కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ చౌరస్తా వద్ద దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ఫీజుల పేరిట మానసికంగా చేసిన ఒత్తిళ్ల కారణంగానే కళాశాలలో చదువుతున్న శ్రావ్య మృతి చెందిందన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వారి నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. ఇప్పటి వరకు ఎంతో మంది విద్యార్థులు చనిపోయినా ప్రభుత్వం చలించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిన మృతి చెందిన శ్రావ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి దిలీప్, బత్తిని సంతోష్, నేతాజీ, ప్రశాంత్, రాజ్ కుమార్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

సమస్యల్లో మేడారం గురుకుల విద్యాలయం

- ఒకే గదిలోనే డార్మెటరీ, తరగతులు
- వరండాలో నిద్రిస్తున్న విద్యార్థులు
- పట్టించుకోని పాలకులు


ధర్మారం : ధర్మారం మండలంలోని మేడారం బాలుర గురుకుల విద్యాలయంలో విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ పాఠశాలలో సౌకర్యాలు లేక నిత్యం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మేడారంలో 2002 సంవత్సరంలో బాలుర గురుకుల విద్యాలయం ఏర్పాటు చేశారు. ఈ విద్యాలయంలో 5 నుంచి 10వతరగతి వరకు 420మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరికి సరిపడ గదులు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యాలయం ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు డార్మెటరీ గదులను నిర్మించలేదు. 6.7,8 తరగతుల విద్యార్థులు ఒకే గదిలోనే చదువుకుంటున్నారు. 9,10 తరగతి విద్యార్థులకే మాత్రం డార్మెటరీ గదులున్నాయి. ఉన్న గదుల్లోనే ఇరుకిరుకుగా విద్యార్థులను కూర్చొబెట్టి బోధన చేస్తున్నారు. డార్మెటరీ గదులు, తరగతి గదులు రెండు ఒకే గదిలోనే నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులకు తమ సామగ్రిని పెట్టుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి విద్యార్థులు వరండాలో నిద్రిస్తున్నారు. క్రీడా మైదానం లేకపోవడంతో విద్యార్థులు క్రీడల పట్ల ఎక్కువగా దృష్టి సారించడం లేదు. విద్యాలయంలో రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించడం లేదు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో సమస్యలు పరిష్కారం కావడంలేదు. విద్యాలయాన్ని ఉన్నతాధికారులు సందర్శించిన దాఖలాలు తక్కువే. గురుకులంలో జరిగే కార్యక్రమాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులకు విద్యార్థులు సమస్యలను విన్నవిస్తే పట్టించుకునేవారు లేరు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.


మేడారంలో బాలుర గురుకుల విద్యాయలం


తరగతి గదిలో పెట్టుకున్న విద్యార్థుల సామగ్రి

ఇబ్బంది పడుతున్నాం

- అభిరాం, 5వతరగతి విద్యార్థి



డార్మెటరీ, తరగతులను ఒకే గదిలో నిర్వహించడంతో ఇబ్బందులు పడుతున్నాం. ఒకే గదిలో ఎక్కువ మంది విద్యార్థులు ఉండడం వల్ల చాలా అవస్థ పడుతున్నాం. ఒకే గదిలో తమ బాక్సులు, వస్తువులను పెట్టుకోవాలన్న ఇబ్బందులు పడుతున్నాం. పాలకులు, అధికారులు పట్టించుకొని వసతులు కల్పించాలి.

క్రీడల్లో వెనుకబడిపోతున్నాం


- ఎస్‌కె మస్తాకిం, 8వ తరగతి విద్యార్థి



క్రీడల్లో రాణించాలన్న ఉత్సాహం ఉంది. గురుకులంలో క్రీడా మైదానం లేదు. ఆట స్థలం లేకపోవడంతో తాము క్రీడల్లో వెనుకబడిపోతున్నాం. డార్మెటరీ గదులే తరగతి గదులుగా వాడుకుంటునాం. దీంతో మాతో పాటుగా ఉపాధ్యాయులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా డార్మెటరీ గదులు నిర్మించాలి.

సమస్యలపై సొసైటీకి నివేదించా..

- రాఘవులు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్



గురుకుల విద్యాలయంలోని సమస్యలపై తమ సొసైటీ అధికారులకు నివేదించా. 2002లో గురుకుల విద్యాలయం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు డార్మెటరీ గదులు నిర్మించలేదు. ఈ సమస్యలపై గురుకుల సొసైటీ అధికారులకు, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్‌కు విన్నవించాం. వారు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఏబీవీపీ కళాశాలల బంద్ విజయవంతం


బంద్‌లో పాల్గొన్న ఏబీవీపీ విద్యార్థులు

పెద్దపల్లి కల్చరల్: విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తున్న ఏబీవీపీ కార్యకర్తలపై అమానుష దాడికి పాల్పడడాన్ని నిరసిస్తూ గురువారం ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్త కళాశాలల బంద్ జిల్లాలో విజయవంతమయ్యింది. జిల్లా కేంద్రంతో పాటు గోదావరిఖని, ధర్మారం, సుల్తానాబాద్, రామగుండం, మంథని, కాల్వశ్రీరాంపూర్, తదితర ప్రాంతాల్లో గల కళాశాలల్లో స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్‌ల ఎదుట విద్యార్థుల సమస్యలపై ధర్నాలు చేస్తే కార్యకర్తలపై లాఠీలు ఝుళిపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పెండింగులో ఉన్న 1700 కోట్ల రీఇంబర్స్‌మెంట్ ఫీజులను విడుదల చేయాలని, తక్షణమే టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శరత్, విక్రమ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి

ఎలిగేడు: స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం, ఆహ్లాదకరంగా ఉండాలంటే ప్రతి ఇంట్లో మొక్కలు నాటాలని ఐకేపీ సీసీ గీస ఆనంద్ తెలిపారు. గురువారం మండలంలోని శివపల్లిలో శ్రీవీరాంజనేయ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో దానిమ్మ, ఉసిరి, మారేడు, టేకు మొక్కలను పంపిణీ చేశారు. నాటిన ప్రతి మొక్కను సంరంక్షించుకోవాలన్నారు. అలాగే ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదోడ్ల నిర్మాణాలను నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓ అధ్యక్షురాలు సృజన, వీఓఏ జ్యోతి, స్వశక్తి సంఘ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.


శివపల్లిలో మొక్కలు పంపిణీ చేస్తున్న అధికారులు

బొంతకుంటపల్లెలో..

సుల్తానాబాద్: మండలంలోని బొంతకుంటపల్లె గ్రామంలో గురువారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, గౌరయ్య, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రజలతో కలిసి వాడవాడలా మొక్కలు నాటారు. ఇంటింటికి తిరిగి పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలు పంపిణీ చేశారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

కలెక్టరేట్: మాదిగలకు ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల కురుక్షేత్రం సందర్భంగా కేంద్ర మంత్రి హోదాలో వర్గీకరణ చేసి తీరుతామని వెంకయ్యనాయుడు చేసిన ప్రకటన వల్ల మాదిగల్లో విశ్వాసం, నమ్మకం పెరిగిందన్నారు. దానిని నిజం చేయాల్సిన బీజేపీ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంథని సామ్యేల్, చందు, సిరిసిల్ల శంకర్, కల్వల మల్లేశ్, మండల అధ్యక్షుడు తాండ్ర శ్రీనివాస్, కనుకుంట్ల సమయ్య, సలాకుల నంబయ్య, కల్వల శ్రావణ్, కల్వల సదయ్య, రాజన్న, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	85.00	90.00
విత్‌స్కిన్	136.00	136.00
స్కిన్‌లెస్	160.00	166.00
బోన్‌లెస్	300.00	320.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి

జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో రైతు, సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో కూలీ..

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో విద్యుదాఘాతానికి గురై గురువారం ఇద్దరు మృత్యువాత పడ్డారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో ఒక రైతు.. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఒకరు మృతి చెందారు.

మెట్‌పల్లి టౌన్: మండలంలోని చింతలపేట గ్రామంలో గురువారం విద్యుదాఘాతంతో మద్దెల అనిల్ (35) అను రైతు మృతి చెందాడు. గ్రామ శివారులోని వ్యవసాయ స్థలానికి ఎప్పటిమాదిరిగానే పనులకు వెళ్లిన అనిల్ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. అనూహ్యంగా అనిల్ విద్యుదాఘాతానికి గురై మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. అనిల్‌కు భార్య వనిత, ఇరువురు కుమార్తెలున్నారు. మృతుడు అనిల్ కుటుంబానికి ప్రభుత్వం రూ. అయిదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని టీపీసీసీ ఓబీసీ సెల్ కన్వీనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్, నాయకులు బొత్కూరి రాజేందర్‌లు డిమాండ్ చేస్తున్నారు.

ఎల్లారెడ్డిపేటలో ఒకరు..

ఎల్లారెడ్డిపేట : విద్యుదాఘాతంతో ఓ నిండు ప్రాణం బలైంది. ఇంటి భవనానికి కొద్దిదూరంలోనే విద్యుత్ మెయిన్‌వైర్లు ఉండడంతో రాచర్లబొప్పాపూర్ గ్రామానికి చెందిన షేక్ నజీర్ (38) అనే దినసరి కూలీ




మృతి చెందిన అనిల్... ఎల్లారెడ్డిపేటలో మృతి చెందిన నజీర్

గురువారం మృత్యువాత పడ్డాడు. బాధితుల కథనం ప్రకారం బొప్పాపూర్ గ్రామంలోని ఓ కాలనీలో 33/11 కేవీ మెయిన్ వైర్లు నజీర్ ఇంటిముందు ఉన్నాయి. ఆయన భవనంపై ఓ చిన్నపాటి పందిరి వేస్తుండగా మెయిన్‌వైర్లు తగిలి విద్యుతాఘాతానికి గురై మృతిచెందాడు. విద్యుత్ మెయిన్‌వైర్లు ప్రాణాంతకంగా ఉన్నాయని వీటిని కొంత దూరంలోకి మార్చాలని కాలనీవాసులు మొరపెట్టుకున్నారు. దీనిని మార్చడం కోసం సుమారు రూ. 25వేల వరకు కాలనీ వాసులు పోగు చేశారు. కొద్దిదూరం మాత్రమే వీటిని తీశారు. ఉదయాన్నే నజీర్ భవనం ఎక్కి పందిరికోసం పనులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొట్టి మృతి చెందాడు. మృతుడికి భార్య ఖలీలా, కూతురు, కొడుకు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు. పోలీసులు సంఘటనాస్థలానికి వెళ్లి కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

అనారోగ్యంతో వృద్ధురాలి ఆత్మహత్య

సిరిసిల్ల రూరల్ : అనారోగ్యం తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది ఎలుక మల్లవ్వ (85) అనే వృద్ధురాలు కార్గిల్‌లేక్‌లో దూకి గురువారం ఆత్మహత్యకు పాల్పడింది. పట్టణంలోని సాయినగర్‌కు చెందిన ఎలుక మల్లవ్వ రాజమల్లు దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుండేవారు. గతంలో భర్త రాజమల్లు చనిపోవడంతో మల్లవ్వ కొడుకు బాలయ్య వద్ద ఉంటోంది. ఆరు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతోంది. ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఆరోగ్యం కుదుట పడకపోవడంతో కుటుంబానికి భారం కావద్దని బావించిన మల్లవ్వ బుధవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. సాయంత్రం వరకు ఆమె ఆచూకి లేకపోవడంతో కుటుంబీకులు గాలిస్తుండగా గురువారం తెల్లవారుజామున పట్టణ శివారులో ఉన్న కార్గిల్‌లేక్‌లో మల్లవ్వ మృతదేహం కనిపించింది. చూసిన ప్రజలు కుటుంబీకులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహన్ని తీసి పోస్టుమార్టం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కొడుకు బాలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారిని చితకబాదిన వృద్ధురాలు

అడ్డుకొని పోలీసులకు అప్పగించిన ప్రజలు

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పాతబస్టాండ్‌లో గురువారం సాయంత్రం చిన్నారిని వృద్ధురాలు చితకబాదుతుండడంతో ప్రజలు



చిన్నారి

అడ్డుకున్నారు. వేములవాడ నుంచి వృద్ధురాలు మూడేళ్ల వయస్సు గల అమ్మాయితో కలిసి సిరిసిల్ల పాతబస్టాండ్‌కు చేరుకుంది. బిస్కెట్లు కావాలని చిన్నారి మారం చేయడంతో ఆగ్రహానికి లోనైన వృద్ధురాలు చిన్నారిని చావు దెబ్బలు కొడుతుండడంతో అక్కడే ఉన్న ప్రజలు అడ్డుకున్నారు. చిన్నారి ఎవరూ అంటూ అడిగితే పొంతనలేని సమాధానాలు చెప్పడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పాతబస్టాండ్‌కు చేరుకుని వృద్ధురాలితో పాటు చిన్నారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

పేలుడు పదార్థాల పట్టివేత

● ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



నిందితులతో పోలీసులు

వెల్గటూర్: అక్రమంగా పేలుడు పదార్థాలు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్ రావు తెలిపారు. గురువారం ఎండపెల్లి స్టేజీ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఓర్సు కృష్ణ, గోగుల అనిల్‌లు ట్రాక్టర్‌లో 30 జిలెటిన్ స్టిక్స్, 30 ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు తరలిస్తూ పట్టుబడ్డారు. వాటిని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్య

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో బత్తిని సుప్రియ అలియాస్ ప్రతిభ(28) అను వివాహిత ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకొని గురువారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పేర్కొన్నారు.

డ్రోన్‌ల వినియోగంపై నిషేధాజ్ఞలు

కరీంనగర్ క్రైం : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్టల వినియోగాన్ని నిషేధించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు సెప్టెంబర్ 8వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్టలు ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘీకశక్తులు వీటిని వినియోగించే అవకాశాలున్నందున సాంకేతిక పరికరాల వినియోగాన్ని నిషేధించామన్నారు. ఎవరైనా వినియోగిస్తే పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 188 ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

మానకొండూర్ : మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్‌కు చెందిన రియాజ్ జాఫర్ (65) అనే వృద్ధుడు మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాల ప్రకారం.. కరీంనగర్‌లోని ముఖరంపురకు చెందిన రియాజ్ జాఫర్ (65), మీర్ మదర్ హుస్సేన్(45)లు ఏపీ15 బీఎల్ 7272 నెంబర్ గల కారులో వ్యక్తిగత పనులపై వరంగల్‌కు వెళ్లారు. పని ముగించుకుని కరీంనగర్‌కు తిరిగి వస్తుండగా, టీఎస్ 03 టీఎల్ 8001 నెంబర్ గల కారు కరీంనగర్ నుంచి వరంగల్ కు వెళ్తూ మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామ శివారులో వరంగల్-రాయపట్నం ప్రధాన రహదారిపై జాఫర్ కారు ను వేగంగా ఢీకొంది. అదే వేగంతో కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తున్న ఏపీ 36 పీ 7494 నెంబర్ గల కారును కూడా ఢీకొంది. ఈ ప్రమాదంలో కరీంనగర్‌కు చెందిన రియాజ్ జాఫర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే కారులో ప్రయాణిస్తున్న మీర్ మదర్ హుస్సేన్ అనే వ్యక్తితో పాటు వరంగల్‌కు చెందిన షాహిద్, నాగరాజ్



రియాజ్ జాఫర్ మృతదేహం

లకు తీవ్రగాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ ఇంద్ర సేనారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ప్రమాదంలో మృతుడి కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. మృతుల కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

నేరెళ్ల ఘటనపై తొలి వేటు..

● సీసీఎస్ ఎస్ఐ రవీందర్ సస్పెన్షన్ ● మరికొందరు పోలీసులపై చర్యలు

సిరిసిల్ల : జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా నేరెళ్ల ఘటనలో పోలీసులపై చర్యలు మొదలయ్యాయి. గురువారం రాత్రి డీఐజీ రవివర్మ విచారణ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని క్రైం కంట్రోల్ స్క్వాడ్ (సీసీఎస్) ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ ఐజీ నాగిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.. మరి కొందరు పోలీసులపై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పలువురికి మెమోలు కూడా జారీ చేసినట్లు సమాచారం. డీఐజీ రవివర్మ విచారణ జరిపి 24 గంటలు గడవకముందే పోలీ సులపై చర్యలు మొదలు కావడం చర్చనీయాంశంగా మారింది. ఈనెల 8న పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే.తారకా రామారావు నేరెళ్ల సంఘటనలో అరెస్టయి షరతుల బెయిల్‌పై వేములవాడలో ఉంటున్న వారిని పరామర్శించి విషయాలను తెలుసుకున్నాడు. ఇలాంటి ఘటన జరగాలని ఎవరూ కోరుకోరని బాధితులకు అండగా ఉంటామని చెప్తూ డీఐజీ నివేదిక రాగానే బాద్యుతలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం డీఐజీ రవి వర్మ వేములవాడలో బాధితుల నుంచి వివరాలను సేకరించారు. పోలీసులను విచారించి వెళ్లిన 24 గంటల్లోనే డీఐజీ నివేదిక మేరకు ఐజీ నాగిరెడ్డి సీసీఎస్ ఎస్ఐ రవీందర్‌ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ హింసాత్మక చర్యకు ఎస్ఐని సస్పెండ్ చేయడంపై జిల్లాలో కలకలం రేపింది.

మొదటి నుంచి వివాదాస్పదుడే....

నేరెళ్ల ఘటనలో సస్పెన్షన్‌కు గురైన సీసీఎస్ ఎస్ఐ రవీందర్ మొదటి నుంచి వివాదాస్పదుడుగానే పేరు తెచ్చుకున్నాడు. 2009 బ్యాచ్‌కు చెందిన రవీందర్ తొలి పోస్టింగ్‌ను కూడా జిల్లాలోనే ఇల్లంతకుంట మండల పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. పలు రకాల అరోపణలు రావడంతో ఎస్పీకి అటాచ్ చేశారు. తిరిగి చొప్పదండికి బదిలీకాగా అక్కడి నుంచి జిల్లా ఏర్పడిన తర్వాత సిరిసిల్లకు సీసీఎస్ ఎస్ఐగా వచ్చారు.

హామీని నిలుపుకున్నాను..

మంత్రి కేటీఆర్

నేరెళ్ల బాధితులను పరామర్శించి ఇచ్చిన హామీని నిలుపుకున్నానని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. వేములవాడ ఆసుపత్రిలో బాధితులను మాట్లాడిన తర్వాత డీఐజీ నివేదిక ప్రకారం చర్యలు తీసుకుంటానని ప్రకటించినట్లే సీసీఎస్ ఎస్ఐని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

గోదావరిఖనిలో పొగాకు, గుట్కా పట్టివేత

కోల్‌సిటీ: గోదావరిఖనిలో గురువారం భారీగా నిషేధిత పొగాకు, గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో రూ.2.54లక్షల విలువైన నిషేధిత పొగాకు, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసున్నారు. స్థానిక మారుతినగర్‌కు చెందిన కేదారి సదానందం ఇంట్లో సోదా చేయగా 1.23లక్షల విలువైన గుట్కా, పొగాకు వస్తువులు లభ్యం అయ్యాయి. చంద్రశేఖర్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ వద్ద 1.29 లక్షల విలువైన గుట్కా, పొగాకు వస్తువులు, మార్కండేయకాలనీకి చెందిన సాంబయ్య వద్ద 2,880 విలువ చేసే పొగాకు వస్తువులను స్వాధీనం చేసుకుని వీరిపై కేసు నమోదు చేసిట్టు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ మహేందర్, ఐడీ పార్టీ పోలీసులు ఉన్నారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట: మండలంలోని రాచాపల్లి గ్రామపంచాయతీ ప రిధిలోని మల్లన్నపల్లె గ్రామంలోని ఓ కిరాణం షాపులో రూ. 1.15లక్షల విలువ గల గుట్కా ప్యాకెట్లను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ అనుమాళ్ల నరేష్‌కుమార్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన చిదురాల అరుణ్‌కుమార్ కిరాణం షాపులో గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు ఉన్న సమాచారం మేరకు గురువారం అతని ఇంట్లో సోదాలు నిర్వహించారు. నిషేదిత గుట్కాలు దొరికినట్లు ఆయన వెల్లడించారు. సుమారు వాటి విలువ రూ. 1.15లక్షల విలువ ఉంటుందని, సదరు కిరాణా షాపు యాజమానిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

యువతి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లిలో పురుగుల మందు తాగి బియ్యాల సౌమ్య (17)అనే యువతి మృతి చెందింది. గ్రామానికి చెందిన సౌమ్య పెద్దపల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. కొన్ని రోజులుగా అనారోగ్యం, కడుపు నొప్పితో బాధపడుతుండ డంతో పలు ఆ సుపత్రుల్లో చికిత్స చేయించుకుంది. అయినా



మృతి చెందిన సౌమ్య

కడుపునొప్పి తీవ్రత తగ్గలేదు. దీంతో బుధవారం రాత్రి సౌమ్య క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమంలో మృతి చెందింది. వారి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

కాంట్రాక్టర్ల కోసమే ప్రాజెక్టుల రీ డిజైన్

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: ప్రాజెక్టుల రీ డిజైన్ కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేదిగా కనబడుతున్నదని, గడిచిన అరవై ఏళ్లలో రాష్ట్రంలో ఎవరూ ప్రాజెక్టులు కట్టనట్లు, ఇప్పుడే కడుతున్నట్లు టీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడి చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నదని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తమ ప్రభుత్వ హయాంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుతో పాటు మానేర్ డ్యామ్‌ను నిర్మించామన్నారు. మానేరు నిర్మించడం వల్లే సీఎం కేసీఆర్ సిద్దిపేట నియోజకవర్గానికి తాగునీటిని తీసుకెళ్లి గెలుస్తూ వచ్చారన్నారు. ఇదే ఎస్సారెస్పీ నీటితో 2011లో ఉభయ గోదావరి జిల్లాల కంటే రికార్డు స్థాయిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వరి సాగు చేపట్టి దిగుబడులు సాధించారని గుర్తు చేశారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదని, రాష్ట్రంలోని రైతులు ప్రాజెక్టులు చూడనట్లుగా టీఆర్ఎస్ నేతలు మాట్లాడడం సరైంది కాదన్నారు.

ఎస్సారెస్పీ ద్వారా ఎన్టీపీసీకి వచ్చే 6.5 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని, మంథని ప్రాంత ఆయకట్టు భూములకు సాగునీటిని అందించేందుకు డిజైన్ చేసి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు రీ డిజైన్ పేరిట వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి 35 కిలోమీటర్ల వరకు సొరంగం మినహా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు గ్రావిటీ ద్వారానే నీళ్లు వచ్చేలా ఇంజినీరింగ్ అధికారులు డిజైన్ చేశారన్నారు. ఇప్పుడు అలా చేయకుండా రీ డిజైన్ పేరిట ప్రాజెక్టులు చేపడుతున్నారన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగాన మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్ల ఎస్సారెస్పీలోకి నీళ్లు రావడం లేదో, మరో 20 ఏళ్ల వరకు భవిష్యత్తులో ప్రాణహితపై ప్రాజెక్టులు కట్టకపోతారా అని ఆయన అన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు

తమ పార్టీకి చెందిన మర్రి శశిధర్ రెడ్డి, శాసనసభా పక్ష నేత జానారెడ్డి పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు వెళ్లి అక్కడ సాగు నీటి కోసం చేపట్టిన చిన్న చిన్న నీటి వనరుల్లాగానే ఇక్కడ కూడా నిర్మిస్తే ప్రయోజనం ఉంటుందని, వ్యయం కూడా తక్కువగానే అవుతుందని ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదని తెలిపారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో ఎస్సారెస్పీ రెండో దశను స్థిరీకరించేందుకు చేపట్టిన కాంతానపల్లి ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో పక్కన పెట్టారన్నారు. ప్రాజెక్టుల ఆయకట్టు స్థిరీకరణకు తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. రైతులకు సాగు నీరు కాంగ్రెస్ హయాంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామని తెలిపారు. ప్రాజెక్టుల రీ డిజైన్, ఎత్తిపోతలకు అయ్యే ఖర్చు భారం భవిష్యత్తులో రైతులపై పడే ప్రమాదముందన్నారు. ప్రాజెక్టులకు వెచ్చిస్తున్న ఖర్చుపై ఆలోచన చేయాలని ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో పార్టీ నాయకులు వేముల రామ్మూర్తి, ఈర్ల కొమురయ్య, యాట మల్లారెడ్డి, శశిభూషణ్ కాచె, నల్లగొండ కుమార్, మంథెన నర్సింగ్, కడార్ల శ్రీనివాస్, కనుకుంట్ల సదానందం, ఎండీ తాజ్, పెర్క సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఎంసెట్ విద్యార్థులకు కౌన్సెలింగ్

● వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ కోర్సులలో సీట్ల భర్తీ

● షెడ్యూల్ ప్రకటించిన వ్యవసాయ యూనివర్సిటీ

జగిత్యాల అగ్రికల్చర్: తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఎంసెట్ ర్యాంకుల ఆధారంగా వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ కోర్సుల్లో సీట్లభర్తీకి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎస్.సుధీర్‌కుమార్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ మేరకు షెడ్యూల్ కూడా ప్రకటించారు. ర్యాంకుల ఆధారంగా తేదీలను ప్రకటించి, విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. యూనివర్సిటీలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు ఓపెన్ కేటగిరిలో 187 నుంచి 1200వ ర్యాంక్ వరకు, మధ్యాహ్నం 2గంటలకు 1201-1700 ర్యాంకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. 29న ఉదయం 10గంటలకు ఓపెన్‌లో 1701-2100, మధ్యాహ్నం 2 గంటలకు 2101-2500 ర్యాంకు వరకు, 30న ఉదయం ఓపెన్‌లో 2501-2900, మధ్యాహ్నం 2901-3200వరకు, 31న ఉదయం 3201-3600 ర్యాంకు వరకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంటుంది. సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు బీసీ-ఎ ఫార్మర్, నాన్ ఫార్మర్ కోటాల కింద 405-7300 ర్యాంకు వరకు, మధ్యాహ్నం 2 గంటలకు బీసీ-బి కేటగిరిలో 187-4600 ర్యాంకు గలవారు, సెప్టెంబర్ 4న ఉదయం 10 గంటలకు బీసీ-సీ కేటగిరిలో 1193-10000 వరకు, ఉదయం 11 గంటలకు బీసీ-డి కేటగిరిలో 396-4400 ర్యాంక్ వరకు, మధ్యాహ్నం 3 గంటలకు బీసీ-ఈ కేటగిరిలో 257-8000 ర్యాంక్ వరకు, సెప్టెంబర్ 5న ఉదయం 10 గంటలకు ఎస్సీ కేటగిరిలో 768-6600 వరకు, మధ్యాహ్నం 2 గంటలకు 6601-8000 వరకు, సెప్టెంబర్ 6న ఉదయం 10 గంటలకు ఎస్టీ కేటగిరిలో 895-6000 వరకు గల అభ్యర్థులు కౌన్సెలింగ్‌కు హజరు కావాల్సి ఉంటుంది. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

కేసీఆర్ సింహం కాదు నక్క

● 30 నుంచి నేరెళ్లలో ఆమరణ దీక్ష ● కాంగ్రెస్ నేత వి హనుమంతరావు

వేములవాడ: సీఎం కేసీఆర్ సింహం కాదు.. నక్క అని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు వి హనుమంతరావు అన్నారు. వేములవాడలోని డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల బాధితులను గురువారం ఆయన పరామర్శించి, గాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన కొడుకు సింహంతో పోల్చుతున్నారని, కానీ ఆయన సింహం కాదు నక్క అని అన్నారు. నేరెళ్ల గ్రామస్థులను పోలీసులు అన్యాయంగా చిత్రహింసలు పెట్టారని, థర్డ్ డిగ్రీ ప్రయోగించడానికి వారేమైనా నక్సలైటా, నయీం గ్యాంగు సభ్యులా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రజాకార్ల రాజ్యాన్ని కళ్లకు కట్టనట్లుగా చూపిస్తున్నారని, దుబాయ్ షేకుల పాలనలోనూ ఇలాంటి చిత్రహింసలు ఉండవన్నారు. బాధితుల మర్మాంగాలకు కరెంట్ షాకు పెట్టారని, తన జీవితంలో ఇంత దారుణమైన సంఘటనను ఇప్పటివరకు చూడలేదని విమర్శించా రు. నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి వచ్చిన వారిని టూరిస్టులుగా అభివర్ణిస్తున్న కేటీఆరే పెద్ద టూరిస్టు అన్నారు. ఇసుక మాఫియా అనవద్దంటే కేటీఆర్ మాఫియా అనాలా అని ప్రశ్నించారు. కేసీఆర్ దొరతనాన్ని ఊరూరా తిరిగి ఎండగడతానని, నేరెళ్ల బాధితులకు ఒక్కొక్కరికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి మెరుగైన వైద్యం అందించాలని డి మాండ్ చేశారు. లేకుంటే ఈ నెల 30 నుంచి నేరెళ్ల లో ఆమరణ దీక్ష చేపడతానని హెచ్చరించారు. నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేందుకు అవసరమైతే రా హుల్‌గాంధీ, సీతారాం ఏచూరి, మాయావతి, రాజా వంటి జాతీయస్థాయి నాయకులను తీసుకువస్తాన న్నారు. బాధితులను పరామర్శించడానికి వచ్చిన మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను అవమానించిన సీఎం కేసీఆర్ మొత్తం దళితులను అవమానించారని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, నాగం కుమార్, ముడికె చంద్రశేఖర్, నాగుల విష్ణుప్రసాద్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేశ్ తదితరులు ఉన్నారు.


బాధితులను పరామర్శిస్తున్న వి.హనుమంతరావు

నేరెళ్ల ఘటనపై డీఐజీ నివేదిక ఏకపక్షమే

సిరిసిల్లరూరల్: నేరెళ్ల ఘటనపై డీఐజీ రవివర్మ ఏకపక్షంగా విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక అందజేశారని సీసీఎస్ ఎస్సై రవీందర్ సస్పెన్షన్ కంటి తుడుపు చర్య అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కె కె మహేందర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరెళ్ల ఘటనలో ఎస్పీతో పాటు 18 మంది పోలీసులు బాధితులను చిత్రహింసలు పెట్టారన్నారు. ఎస్పీని కలిసేందుకు వెళ్లిన బాదిత కుటుంబాలతో నిర్లక్ష్యంగా మాట్లాడారని తెలిపారు. డీఐజీ కేవలం బాధితులతోనే మాట్లాడి విచారణ చేపట్టారని, బాధిత కుటుంబాలను విచారించి సంఘటన స్థలాలను పరిశీలించకుండా ఏకపక్షంగా విచారణ చేపట్టి నివేదికను అందించారని ఆరోపించారు. ఈ ఘటనలో ఎస్పీతో పాటు పాల్గొన్న 18 మంది పోలీసులను సస్పెండ్ చేసి, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డీజీఎం పర్సనల్‌గా బాధ్యతలు స్వీకరించిన చిత్తరంజన్‌కుమార్

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి డీజీఎం ప ర్సనల్‌గా గురువారం చిత్తరంజన్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, యూనియన్ నాయకులు చిత్తరంజన్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికి మాట్లాడారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చిత్త రంజన్‌కుమార్ 1990లో సంక్షేమాధికారిగా చేరి అంచెలంచె లుగా డీజీఎం పర్సనల్ అధికారి స్థాయికి ఎదిగాడన్నారు. బెల్లంపల్లి ఏరియాలో పని చేసిన కాలంలో కార్మికులతో, యూనియన్ ప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంచి సం బంధాలు కొనసాగించాడని పేర్కొన్నారు.

'ఉనికి కోల్పోతామనే వారసత్వాన్ని అడ్డుకున్నారు'


7ఎల్ఈపీ గేట్‌మీటింగ్‌లో మాట్లాడుతున్న మల్లయ్య

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో వీఆర్ఎస్ అమలైతే తమ ఉనికి ప్రశ్నార్థకమౌతుందని జాతీయ సంఘాలు కుట్రపూరితంగా అడ్డుకున్నాయని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కెంగర్ల మల్లయ్య పేర్కొన్నారు. గురువారం 7ఎల్ఈపీలో జరిగిన గేట్‌మీ టింగ్‌లో ఆయన మాట్లాడారు. ఒకఅజ్ఞాత వ్యక్తితో కోర్టులో కేసు వేయించి రద్దుకు కా రణమైన జాతీయ సంఘాలు సమ్మె పేరుతో కార్మికు లను మభ్య పెట్టే ప్రయత్నంచే సి విఫలమయ్యాయని మల్లయ్య తెలిపారు. కోర్టు తీర్పులకు లోబడి వీఆర్ఎస్ అ మలు చేసేలా చూడాలని సీఎం కేసీఆర్ సంస్థ సీఎండీని ఆదేశించారని, త్వరలో వీ ఆర్ఎస్ కల సాకారం అవుతుందని మల్లయ్య తెలిపారు. జాతీయ సంఘాల తప్పుడు విధానాల కారణంగా 10వ వేజ్‌బోర్డు ఆలస్యం అవుతోందని ఆరోపించారు. పెన్షన్‌పై చేసుకున్న ఒప్పందంతో కార్మికులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉన్నట్లు మల్లయ్య తెలిపారు. మెరుగైన వేతనాలు సాధించే సత్తా వారికి లేదన్నారు. ఈగేట్‌మీటింగ్‌లో నాయకులు సారంగపాణి, ఐలిశేని వాస్, సత్యనారాయణరెడ్డి, ప్యారెమియా, శంకర్‌నాయక్, స్వామి, కొంగరరవీందర్, ఎల్కపల్లి సదయ్య, రాజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, రాంచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

బొగ్గు కంపెనీల్లో 'స్వచ్ఛ పఖ్‌వాడ'

● కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి ఆదేశం

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఈ నెల 16 నుంచి పక్షం రోజుల పాటు 'స్వచ్ఛ పఖ్‌వాడ' కార్యక్రమాన్ని బొగ్గు పరిశ్రమల్లో నిర్వహించాలని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి సుశీల్‌కుమార్ ఆదేశించారు. సింగరేణి కూడా ఇందులో పాల్గొనాలని కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి టెలీ కాన్ఫరెన్సులో సూచించగా పాటించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సింగరేణి సీఎండీ శ్రీధర్ తెలిపారు. ఉన్నతాధికారులతో గురువారం శ్రీధర్ వెంటనే టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. స్వచ్ఛ పఖ్‌వాడ (పరిశుభ్రత-పారిశుధ్యం)పై పక్షం రోజులు కార్యక్రమానికి స్వాతంత్ర్య దినోత్సవం నాడు శ్రీకారం చుట్టి ఈ నెల 16 నుంచి అన్ని బొగ్గు గనుల పరిశ్రమల్లో నిర్వహించాలన్నారు. అన్ని ఏరియాల్లో దీనికి సంబంధించిన కార్యక్రమాలపై పోటీలు జరిపి ఫలితాలను, నివేదికలను తమకు పంపాలని, అత్యుత్తమ కార్యక్రమ నిర్వాహకులకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొ న్నారు. ఆయా ఏరియాల్లోని ఆసుపత్రులు, పాఠశాలలు, కాలనీల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, మొక్కలు నాటడం, వంటి పోటీలు ఉంటాయని సింగరేణిలోని 11 ఏరియాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సీఎండీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇక్కడ సింగరేణి పీఆర్ఓ ఒక ప్రకటనలో తెలియజేశారు.

సమస్యలు పరిష్కరించడంలో టీబీజీకేఎస్ విఫలం

● ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య

గోదావరిఖని: కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో టీబీజీకేఎస్ విఫలమైందని ఏఐటీయూసీ అధ్యక్షులు వై గట్టయ్య ఆరోపించారు. యూనియన్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చే యాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గట్టయ్య మాట్లాడుతూ టీబీజీకేఎస్ తన గుర్తింపు కాలంలో కార్మికుల సమస్యలు గాలికొదిలేసిందన్నారు. ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలు పరిష్కరించడంలో పూర్తిగా విఫ లమయ్యారని ఆరోపించారు. కార్మికులందరూ తమ యూనియన్ వైపు చూస్తున్నారని, పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. టీబీజీకేఎస్ నాయకులు వారస త్వం ఇప్పిస్తామని కార్మికులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నా రన్నారు. యూనియన్లు మార్చే నాయకుల మాటలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. జాతీయ సంఘాల నుంచి ప్రాంతీయ సంఘానికి వచ్చిన నాయకులు వేజ్‌బోర్డు సమస్యల పరిష్కార జాప్యంపై ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, భాస్కర్, వెంకటరెడ్డి, శ్రీనివాస్, అశోక్, చేరాలు, పరమాత్మ, జగదీశ్వర్ పాల్గొన్నారు.

పొత్తు దిశగా అడుగులు..

● ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్ల మధ్య చర్చలు

● విధి విధానాలపై త్వరలో తుది రూపం

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

త్వరలో జరగనున్న సింగరేణి గుర్తింపు యూని యన్ ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల మధ్య పొత్తు కుదరనుంది. ఈ రెండు యూనియన్లు ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నాయి. మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఖమ్మం జిల్లాలలోని మొత్తం 11 ఏరియాలతో పాటు హైదరాబాద్ కార్పొ రేట్‌లో కూడా ఎన్నికలు జరుగుతాయి. 2012 జూన్‌లో జరిగిన ఎన్నికల్లో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఎన్నికైంది.

నాలుగు సంవత్సరాల కాల పరిమితి 2016 ఆగస్టులోనే ముగిసింది. ఎట్టకేలకు ఈనెల 14న డిప్యూటీ సీఎల్‌సీ సింగరేణి యూనియన్ ఎన్నికల అధికారి శ్యాంసుందర్‌రావు నేతృత్వంలో హైదరా బాద్‌లో సమావేశం జరగనుంది. ఆ సమావేశంలో ఎన్నికల తేదీని, పూర్తి స్థాయి షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్య పొత్తుపై చర్చలు జరుగుతు న్నాయి. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి ఈ పొత్తుపై ప్రత్యేక శ్రద్ధ వహి స్తున్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలపై చర్చ జరుగుతోంది. 2012లోనూ ఈ రెండు యూనియ న్ల మధ్య చర్చలు జరిగినప్పటికీ పొత్తు విఫలమైంది. గతంలో ఏఐటీయూసీతో టీఎన్‌టీయూసీ పొత్తు పెట్టుకున్న దాఖలాలున్నాయి.

చర్చలు జరుగుతున్నాయి....

జనక్‌ప్రసాద్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి



పొత్తు కోసం ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. వీలైతే ఈ నెల 14లోపే పొత్తు ప్రక్రియను పూర్తి చేసుకుంటాం. విధి విధానాలపై మాత్రమే చర్చించుకోవాల్సి ఉంది. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ పొత్తు భవిష్యత్‌లో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే మేము చొరవ చూపుతున్నాం.

కేంద్ర నాయకత్వం చర్చిస్తోంది

సీతారామయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి



ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి పొత్తుపై చొరవ చూపుతున్నారు. మా యూనియన్ కేంద్ర నాయకులు కూడా చర్చిస్తున్నారు. మొత్తానికి పొత్తు అవకాశాలను కాదనలేం. చర్చలైతే జరుగుతున్నాయి. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ, సాధన కోసం పొత్తు విషయంలో పాజిటివ్‌గానే ఉన్నాం.

'డిప్లొమా అభ్యర్థులకు ప్రమోషన్లు కల్పించాలి'

శ్రీరాంపూర్: సింగరేణి విధులు నిర్వహిస్తూ మెకానిక ల్, ఎలక్ట్రికల్ డిప్లొమా అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని ఏఐటీ యూసీ కార్యదర్శి బాజీసైదా పేర్కొన్నారు. గురువారం ఆ యన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా 2016లో జరిగిన మెకానికల్, ఎలక్ట్రికల్ అర్హత పరీక్షల్లో అసిస్టెంట్ ఫోర్‌మెన్, ఎలక్ట్రికల్ ట్రైనీగా 40మంది, అసిస్టెంట్ ఫోర్‌మెన్ మెకానికల్ ట్రైనీగా 64 మంది కంపె నీలో ఉద్యోగం చేస్తున్నారన్నారు. కంపెనీలో సంవత్సరం శిక్షణ కాలం పూర్తి చేసుకుని 2017లో జరిగిన పరీక్షల్లో పాసై 64మంది మెకానికల్, 40మంది ఎలక్ట్రికల్‌లో అర్హత పొంది ఉన్నారని పేర్కొన్నారు. దాదాపు నాలుగు నెలలు గ డుస్తున్నా వారికి ఇంతవరకు ప్రమోషన్లు కల్పించలేదన్నా రు. దీంతో వారికి రావాల్సిన అలవెన్సులు, ప్రేడులు కోల్పో యి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే యాజ మాన్యం వారికి కౌన్సెలింగ్ నిర్వహించి కోరుకున్న ప్రాంతం లో ప్రమోషన్ కల్పించి ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్, నాయకు లు ప్రసాద్‌రెడ్డి, సత్తయ్య, మురళీచౌదరి, చిట్యాల పోశం, నాగభూషణం, విజయ్‌కుమార్, అర్జున్, శంకరయ్య, రామ వరాజు, సదానందం, భాస్కర్‌రావు, బాపు, శ్రీనివాసరావు త దితరులు పాల్గొన్నారు.

'రక్షణ సూత్రాలు పాటించాలి'

శ్రీరాంపూర్: రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తికి పాటు పడాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూ ర్‌లోని ఆర్కె-7గనిలో జూలై మాసంలో ఉత్ప త్తి లక్ష్యసాధనలో భాగస్వాములైన ఉద్యోగు లకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి మాట్లాడారు. ఆర్కె-7గని ఉత్పత్తి లక్ష్యసాధ నలో ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ జాఫర్, గ్రూప్ గనుల ఏజెంట్ జాన్‌ఆనంద్, అధికారులు వ జీ, సత్యనారాయణ, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షు డు సురేందర్‌రెడ్డి, లింగమూర్తి పాల్గొన్నారు.

చార్జిషీట్, బదిలీలకు భయపడేది లేదు

● హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

గోదావరిఖని:సింగరేణి యాజమాన్యం హెచ్ఎంఎస్ నాయకులపై చార్జిషీట్లు, బదిలీలు చేస్తే భయపడేది లే దని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య స్పష్టం చేశారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేక రులతో వారు మాట్లాడుతూ యాజమాన్యం కక్ష సా ధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. సమ్మె సందర్భంగా మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన నాయకులకు చార్జిషీట్ ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. జీడీకే 1, 5వ గనులపై గేట్‌మీటింగ్‌లో జాతీయ సంఘాల జేఏసీ ప్రధాన నాయకులు పాల్గొంటే పిట్ నాయకులపై చర్యలు తీసుకోవడం సిగ్గుచేటని మండి పడ్డారు. అలాగే ఓసీపీ డంప్‌యార్డుల్లో బొగ్గు కాల్చి వేస్తున్నారని, దీనిపై యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయ కులు వీ ప్రతాపరావు, ఖయ్యూం, మొగిలి, గౌహర్‌బేగ్, రాజయ్య, బాలయ్య, శ్రీనివాస్, చాంద్, రాంచందర్, రాజయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

సింగరేణిలో అప్రకటిత ఎమర్జెన్సీ..

శ్రీరాంపూర్: సింగరేణిలో అప్రకటిత ఎమర్జెన్సీ అ మలు చేస్తూ కార్మిక సంఘాల హక్కులను హరించి వే స్తున్నారని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి రియాజ్‌అహ్మద్ ఆరోపించారు. గురువారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావే శంలో మాట్లాడారు. సంస్థలో అధికా రులు తమ తప్పులను కప్పి పుచ్చు కునేందుకు కార్మిక సంఘాలను అణి చి వేస్తున్నారని పేర్కొన్నారు. టీబీజీ కేఎస్ యాజమాన్యంతో కుమ్మక్కై ఇ తర యూనియన్లను గనుల వద్దకు రాకుండా, గేట్ మీటింగులు పె ట్టకుండా కోడ్ ఆఫ్ డిసిప్లేన్ అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్, కార్యదర్శి తిరుపతిగౌడ్, జీవన్‌జోయల్, కరీముల్లా, వినయ్, ముస్కె మల్లేష్, రాజేంద్రప్రసాద్, కొమ్ము వెంకన్న, గండి సతీష్, తిరుప తిరెడ్డి, అశోక్, సారయ్య, అన్ని గనుల పిట్ కార్యదర్శు లు పాల్గొన్నారు.


'కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న యాజమాన్యం'

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి యాజ మాన్యం సమస్యలపై ప్రశ్నించే వారిపై కక్షసా ధింపు చర్యలకు పాల్పడుతున్నదని హెచ్ఎం ఎస్ ఆర్జీ-2 నాయకులు ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్జీ-1,2 ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా గెలిచి నప్పటి నుంచి కార్మికుల సమస్యలను యాజ మాన్యం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యే లా కృషిచేసినట్లు తెలిపారు. ఈవిలేకరుల సమావేశంలో రామయ్య, మామిడి తిరుపతి, ప్రభాకర్, బర్ల రవీందర్, ఆరిఫ్, సమ్మయ్య, సత్యనారాయణ, సమ్మిరెడ్డిలు పాల్గొన్నారు.

'కార్మికుల ప్రయోజనాలే ఏఐటీయూసీ లక్ష్యం'

శ్రీరాంపూర్: సింగరేణి కార్మికుల ప్రయోజనాలే ఏఐటీ యూసీ ప్రధాన లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్ లోని ఆర్కెన్యూటెక్ గని రెండో బదిలీ గేట్ మీటింగ్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ నెల 17,18 తేదీల్లో రాం చీలో జరగబోయే వేజ్‌బోర్డు సమావేశంలో కార్మికులకు ఫి ట్‌మెంట్ బెనిఫిట్ అమలయ్యే అవకాశం ఉందన్నారు. రూ.46కోట్ల నష్టంతో ఉన్న పెన్షన్ లోటును పూడ్చేందుకు యాజమాన్యం వాటాగా 7శాతం చెల్లించేందుకు బొగ్గు సంస్థలను ఒప్పించడం జరిగిందన్నారు. పోస్టు మెడికేర్ స్కీం ద్వారా రిటైర్డు కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందిం చేందుకు రూ.18వేలు యాజమాన్యం వాటాగా చెల్లిస్తాయ న్నారు. మొదటి క్యాటగిరి కార్మికులకు 5వేల జీతం పెం చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాజీసైదా, ఉపాధ్యక్షుడు భీమరాజు, కోశాధికారి క్రిష్ణమూ ర్తి, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్యాం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏఐటీయూసీ నేత సీతారామయ్య



జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ంవైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథక ప్రారంభోత్సవానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలూ తరలొచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు ప్రజలు చప్పట్లు, ఈలలతో సభను హోరెత్తించారు. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్

సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకుంటున్న కళాకారులు

నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద సభావేదికపై టీఆర్ఎస్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు

ఎస్సారెస్పీ వద్ద ఏర్పాటు చేసిన భారీ కటౌట్

పోలీసుల బందోబస్తు

ప్రాంగణంలో పులిహోర తింటున్న రైతులు

వర్షానికి పరదా అడ్డుపెట్టుకున్న పోలీసులు

ఎస్సారెస్పీ వద్ద స్తంభించిన ట్రాఫిక్

సభావేదిక వద్దకు వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

శంకుస్థాపన పనులకు పూజ చేస్తున్న కేసీఆర్

సభా ప్రాంగణంలో ఎండవేడిమికి పేపర్లను అడ్డుపెట్టుకున్న మహిళలు

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం

పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి

సభలో కేసీఆర్‌కు సన్మానం



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

